

# నగరంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 15వ డివిజన్‌లో రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం నవభూమి బ్యూరో, జూలై 08:** నగరంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రి మంగళవారం ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 15వ డివిజన్ లో మునిసిపల్ సాధారణ నిధులు రూ. 23.75 లక్షలతో కాకతీయ హిల్స్ నుండి మెయిన్ రోడ్డు వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, రూ. 24.5 లక్షలతో జిఆర్ఆర్ శ్రీనివాసం నుండి పుట్టకోట బి.టి. రోడ్డు వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నగరంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో సకాలం లో పూర్తి చేయాలని తెలిపారు. ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా తమ వంతు సహకారం అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలు పెద్ద ఎత్తున నాటి, వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కాలనీలో ఉన్న నీటి సరఫరా సమస్యల పరిష్కారానికి చర్యలు



తీసుకోవాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, 15వ డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణ సైదుబాబు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# మునగ తోటలను పరిశీలించిన కలెక్టర్

**టేకులపల్లి జూలై 8 నవభూమి ప్రతినిధి:** జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ టేకులపల్లి మండలం రాంపురం గ్రామపంచాయతీలో మునగ తోట సాగు చేస్తున్న రైతు గాంధీ మునగ తోటను మంగళవారం సందర్శించి పంటసాగును చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. మునగ తోటల పెంపకంపై మొగ్గు చూపాలని ఎక్కువ మొత్తంలో సాగు చేయాలని రైతులకు కోరారు. మునగ తోటల వలన రైతులకు ఆకుల ద్వారా కాయల ద్వారా ఎండిన విత్తనాల ద్వారా అధిక ఆదాయం వస్తుందని తెలియజేశారు. రైతులు బయో చారుకోల్ తయారు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి గ్రామంలో ప్రతి ఇంటిలో నీరు నిల్వ ఉన్నచోట ఇంకుడు గుంట నిర్మాణాలను వెంటనే చేపట్టి వర్షాకాలంలో వ్యాధులు రాకుండా నీరు నిలవకుండా చూడాలని గ్రామస్తులను పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. రైతులు కూరగాయల సాగువలన అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జీవనజ్యోతి బీమా యోజన ఇన్సూరెన్స్ పాలసీలను సిద్ధపరచుకోవాలనీ



కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్లేశ్వరి,, తాహసిల్దార్ వీరభద్రం, మండల పంచాయతీ అధికారి జక్కుల గణేష్ గాంధీ, మండల వ్యవసాయ అధికారి అన్నపూర్ణ, ఉపాధి హామీ పథకం అదనపు కార్యక్రమా అధికారి కాళంగి శ్రీనివాస్, ఇందిరా క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి గణపవరం రవికుమార్,ఇంజనీరింగ్ కన్సల్టెంట్ మొగిలి తిరుపతయ్య, కార్యదర్శి రాజశేఖర్, సీసీలు శ్రీలత, సునీల్ సాంకేతక సహాయకుడు సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు సాగర్ వ్యవసాయ విస్తరణ అధికారి భాగ్యశ్రీ, గాంధీ, బాలు పాల్గొన్నారు


నవభూమి



జిల్లా అనుబంధం

09 జులై,2025 బుధవారం పేజీలు:13

www.epaper.navabhoomi.in


# సార్వత్రిక సమ్మెతో కేంద్రం దిగిరావాలి

- సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

**కొత్తగూడెం జులై 8 నవభూమి ప్రతినిధి:** కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ దేశ సహజ వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను తక్కట్టుపెడుతున్న కేంద్రం తీరుకు నిరసనగా బుధవారం నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెతో కేంద్రం దిగి రావాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక శేషగిరిభవన్ లో అయన మీడియాతో



చట్టాలను, హక్కులను య ా జ వ ా న్యా ల క ు అనుకూలంగా మార్చేందుకు కేంద్రం కుట్రచేస్తోందని, విమర్శించారు. ధరలను నియంత్రించడంలో కేంద్రం విఫలం చెందడంతో పేద, సామాన్య ప్రజలు రెండుపూటలా తినలేని పరిస్థితులు నెలకొన్నా

మాట్లాడారు. మోడీ ప్రభుత్వం కార్మికులు, రైతులు, సామాన్య ప్రజల హక్కులపై దాడికి పాల్పడోతోందని, ప్రజాస్వామ్య, రాజ్యంగ హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. కేంద్రం తీసుకువస్తున్న సంస్కరణలు, చట్టాలు దోపిడీ వర్గాలకు మేలుచేసే విధంగా ఉన్నాయని, కార్మికులు, ప్రజలకోసం కాకుండా కార్పొరేట్ సంస్థలకోసమే పనిచేస్తున్నదని ఆరోపించారు. పోరాటాలు, ప్రాణత్యాగాలతో సాధించుకున్న కార్మిక యన్నారు. సమ్మె విజయవంతం కోసం జిల్లా వ్యాపితంగా సిపిఐ శ్రేణులు, అనుబంధ కార్మిక, ప్రజాసంఘాలు కృషిచేయాలని పిలుపునిచ్చారు. అన్నివర్గాల ప్రజలను ఇబ్బందులపాలు చేస్తున్న కేంద్రానికి సార్వత్రిక సమ్మె గుణపాఠం కావాలని, సంఘటిత, అసంఘటిత కార్మికులు, ఉద్యోగులు సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని, ప్రజలు, వ్యాపారవర్గాలు సమ్మెకు సహకరించాలని సాబీర్ పాషా కోరారు

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- సీపీఎం జిల్లా నాయకులు దివ్వెల వీరయ్య

**ఎర్రుపాలెం,నవభూమి,జులై 8:** :కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన10 గంటల పని దినాల జీవో 282 ను ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య డిమాండ్ చేశారు. బుధవారం జరుగనున్న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.అనంతరం జీవో ప్రతులను దగ్ధం చేశారు.సిపిఎం పార్టీ, వివిధకార్మిక,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మండల పరిధి లోని రేమిడిచర్ల, రామపురంగ్రామాలలో ప్రదర్శన నిర్వహించారు.పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దివ్వెల వీరయ్య మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టా లను రద్దుచేసి కార్మికులను కార్పొరేట్ సంస్థలకు బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్లను తీసుకొని వచ్చిందని వాటి ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఒక పక్క కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని కార్మిక వర్గం పోరాడుతుంటే




ప్రభుత్వాలు మాత్రం ఉన్న చట్టాలు పూర్తిగా నిర్వీర్య పరుస్తుందని కార్మికులకు మాట్లాడే హక్కును కూడా కాలరాస్తున్నారని ఆగ్రహాన్ని వ్యక్తపరిచారు.కేంద్ర రాష్ట్ర కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా తొమ్మిదవ తారీఖున జరుగు సార్వత్రిక సమ్మెలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గామాసు జోగయ్య,నాగులవంచ వెంకటరామయ్య, గురవయ్య,శివయ్య,తరుణ్ తదితరులు పాల్గొన్నారు

## వైయస్సార్ చిరస్మరణీయుడు



**చింతకాని, నవభూమి, జులై 8:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి చిరస్మరణీయుడని చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు కొనియాడారు. మంగళవారం వైయస్సార్ 76వ జయంతి పురస్కరించుకొని మండల పరిధిలోని పందిళ్ళపల్లి బస్టాండ్ సెంటర్లోని వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల ఆరోగ్య భద్రత కోసం తీసుకువచ్చిన ఆరోగ్య శ్రీ పథకం రాష్ట్రంలోని పేదలందరికీ ప్రాణం పోసిందని కీర్తించారు. ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించిన ఆరోగ్య ప్రదాత రాజశేఖర్ రెడ్డి అని ఆయన ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. చనిపోయిన మరణం లేని వ్యక్తి వైయస్సార్ అని ప్రజల గుండెల్లో నేటికీ నిలిచిపోయిన మహనీయుడని పేర్కొన్నారు. రాజశేఖర్ రెడ్డి పరిపాలనలో రాష్ట్రంలో స్వర్ణ యుగం లాంటిదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు, వైయస్సార్, జగన్మోహన్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

## చిర్రా వీరమ్మకు అంబటి నివాళి



**చింతకాని, నవభూమి, జూలై 8:** మండల ఎస్సీ సెల్ నాయకులు, బొప్పారం గ్రామ కాంగ్రెస్ నాయకులు చిర్రా సుబ్బయ్య మాతృమూర్తి చిర్రా వీరమ్మకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు నివాళులర్పించారు. అనారోగ్యంతో మంగళవారం మృతి చెందిన రాజమ్మ మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పందిళ్ళపల్లి మాజీ ఎంపీటీసీ ఓర్సు వీరభద్రం, మండల నాయకులు చాట్ల చంద్రం, చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## కృష్ణమూర్తి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**ఏన్కూరు నవభూమి జులై 8–** తాళ్లూరి కృష్ణమూర్తి కుటుంబాన్ని మంగళవారం వాయిదా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ పరామర్శించారు. మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామానికి చెందిన తాళ్లూరి కృష్ణమూర్తి ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కృష్ణమూర్తి కుమారుడు నవీన్ కాంగ్రెస్ చురుగ్గా తిరుగుతుంటాడు. నవీన్ కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు బొబ్బల సౌజన్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, మాజీ ఎంపీటీసీలు మేడ ధర్మారావు, గూగులోతు లచ్చి రామ్ నాయక్, నన్నే ఖాన్, మొగిలి నాగరాజు, అప్పికట్ల నాగేశ్వరరావు, నల్లమల శివకుమార్, పంతగాని నరేష్, వెంకటేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా నాయకుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ధన్యజీవి

■ ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే రాందాస్





**జూలురుపాడు, జూలై 08 (నవభూమి ప్రతినిధి)–** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ నాయకులు వై ఎస్ రాజశేఖర రెడ్డి కే దక్కిందని వైరా నియోజక వర్గ శాసన సభ్యులు మాళోత్ రాందాస్ నాయక్ ప్రస్తుతించారు. మంగళ వారం వై ఎస్ ఆర్ జయంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన కార్య క్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండల కేంద్రంలో పాప కొల్లు చౌరస్తాలో గల వై ఎస్ ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, కేకు కోసి మిఠాయిలు పంచుకుని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను త్రికరణ శుద్ధిగా ఆచరించి చూపించిన మహనీయుడని కీర్తించారు. వినూత్న పథకాలైన్ సాంకేతిక విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్,
ఆరోగ్యశ్రీ, రుణ మాఫీ వర్తించని రైతులకు ఇన్ ఫుట్ సబ్సిడీ అందించారని అన్నారు. జల యజ్ఞం పేరుతో అనేక సాగు నీటి ప్రాజెక్టులు మొదలు పెట్టారని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యాన్ని పేదల ముంగిటికి చేర్చిన గొప్ప నాయకుడిని పొగిడారు. ఆయన ఆశయ సాధన కోసం మనందరం కృషి చేయడమే ఆయనకిచ్చే నిజమైన నివాళి అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి,పగడాల మంజుల,దుద్దుకూరు మధు,వేల్పుల నరసింహారావు,చిన్న నాగేశ్వర రావు,చౌడం నరసింహా రావు,రామకృష్ణ,సుందర్,
యోహాన్, తది తరులు పాల్గొన్నారు.

**పాప కొల్లు గ్రామంలో.....**

మండల పరిధిలోని పాపకొల్లు గ్రామంలో వై ఎస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కొదుమూరి కోటేశ్వర రావు నాయకత్వంలో మంగళవారం వై ఎస్ ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేకు కోసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాలేపు భద్రయ్య,అప్రు,వంశీ,అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

- ■ పాఠ్యపుస్తకాలు యూనిఫాంలు సకాలంలో అందజేయాలి
- ■ విద్య హక్కు చట్టాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలి
- ■ కార్పొరేట్, ప్రైవేటు విద్య సంస్థల ఫీజు దోపిడీని అరికట్టాలి
- ■ గుండాల మండల కార్యదర్శి గడ్డం వరుణ్

**గుండాల జులై 7 నవభూమి:** మండలలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించాలని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలని, ఫీజు దోపిడీని అరికట్టాలిని, విద్యా సంస్థల్లో స్టేషనరీ అమ్మకాలపై చర్యలు తీసుకోవాలిని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎంఈఓ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండాల మండల కార్యదర్శి వరుణ్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం పున ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న



కనిపించడం బాధాకరం అని అన్నారు. తక్షణమే పాఠ్య పుస్తకాలు యూనిఫాంలో విద్యార్థులకు అందజేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని ఉన్న ప్రభుత్వ పాఠశాలలో కొన్నిచోట్ల అరకొర వసతులు మాత్రమే ఉన్నాయని, సరిపడ గదులు లేక విద్యార్థుల అవస్థలు పడుతున్నారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు పిలుపునిస్తామని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో తరుణ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# పందిళ్ళపల్లిలో ఘనంగా వైఎస్సార్ జయంతి

**చింతకాని, నవభూమి, జులై 8:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను మంగళవారం మండల పరిధిలోని గ్రామంలో పందిళ్ళపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లోని వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైయస్సార్ తో పాటు ఎనుముల సొందురెడ్డి విగ్రహానికి, మాజీ సర్పంచ్ ఇనుకుళ్ళ పుల్లారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన వైయస్సార్ అభిమానులు జగన్మోహన్ రెడ్డి అభిమానులు ఆనాటి వైయస్సార్ పాలన గుర్తు చేసుకున్నారు. వైయస్సార్ పేదల పక్షపాతి అని, దేశ రాజకీయాల్లో చిరస్మరణీయుడని కొనియాడారు. అనంతరం దేవరపల్లి రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆనం ప్రభాకర్ రెడ్డి, వైఎస్సార్, జగన్ మోహన్ రెడ్డి అభిమానులు, కాంగ్రెస్ నాయకులు దేవరపల్లి సుధాకర్ రెడ్డి, కొండపరెడ్డి రవీందర్ రెడ్డి, వాకా వీరారెడ్డి, మండే రామయ్య,



ఇనుకుల్ల గిరిధర్ రెడ్డి, రెడ్డిమల్ల వెంకటరెడ్డి, కిలారు భిక్షమారెడ్డి, చల్లా వెంకటేశ్వర రెడ్డి, మండే శ్రీను, కొండపరెడ్డి తిరుపతిరెడ్డి, ఇనుకుల్ల సుధాకర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, నెంబర్ వెంకటేశ్వర్లు, లింగం రాంబాబు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమస్యలు పరిష్కరించండి




**జూలూరుపాడు, జూలై 08 (నవభూమి ప్రతినిధి)-** స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల ఏ ఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. దీనికి నాయకత్వం వహించిన జిల్లా సహాయ కార్యదర్శి చాంద్ పాషా మాట్లాడుతూ వర్షా కాలం ప్రారంభమైనది.తరుణ వ్యాధులు నుంచి ప్రజా ఆరోగ్యాన్ని సంరక్షించేందుకు ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను భర్తీ చేయాలని అన్నారు.వైద్యసిబ్బంది సకాలంలో విధులకు హాజరైయ్యే విధంగా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఏజెన్సీ మండలంలో అర,కొర వసతులతో రోగులు ఇబ్బందులు పడుతున్నారని, 24 గ్రామ పంచాయతిలలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని కోరారు. మండలంలో కిడ్నీ వ్యాధి రోగులు అధిక సంఖ్యలో ఉన్నారని డయాలసిస్ కేంద్రాన్నిఏర్పాటు చేయాలని పి హెచ్ సి ని అప్ గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు పసుపులేటి పవన్,చాపల మడుగు హర్షవర్ధన్, వంశీ,రాజేష్,గణేష్,సురేష్,వేణు,రమేష్ నాగరాజు, సంతోష్, కిరణ్ ,సాయి,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బేతాళపాడును సందర్శించిన విద్యుత్ అధికారులు



**జూలూరుపాడు, జూలై 08 (నవభూమి ప్రతినిధి)-** విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం బేతాళ పాడు గ్రామస్థులు విద్యుత్ కార్యలయం ముందు ధర్నా నిర్వహించిన విషయం విదితమే. స్పందించిన విద్యుత్ అధికారులు మంగళవారం బేతాళ పాడు గ్రామానికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు.రాత్రి వేళ విద్యుత్ సరఫరా లో అంతరాయంతో ఇబ్బంది పడుతున్న విషయం వివరించారు. మిడిల్ పోల్స్, ట్రాన్స్ఫార్మర్ సమస్యలు పరిష్కరించాలని తెలిపారు.తక్షణమే చర్యలు తీసుకుంటామని విద్యుత్ శాఖ ఏ డి ఈ రవికుమార్ తెలిపారు. ఆయనతో పాటు ఇంచార్జ్ ఏ ఈ నరసింహారావు సబ్ ఇంజనీర్ ప్రవీణ్ పాల్గొన్నారు

# శ్రీరేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్న పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ -నవభూమి:** ఉప్పల్ హిల్స్ కాలనీ వాసుల ఆధ్వర్యంలో శ్రీరేణుక ఎల్లమ్మ కళ్యాణంలో ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డితో కలిసి కళ్యాణంలో పాల్గొన్న కాలనీ వాసులు, అమ్మ వారి కళ్యాణం వైభవంగా జరిగింది.అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో అబ్బయ్య, కుమారస్వామి, సుధాకర్ యాదవ్ నరసింహ గౌడ్, రామచందర్, శంకర్ నాయక్,రాజ్ కుమార్, కొమురయ్య, నాగరాజు, పాల్గొన్నారు



# వైయస్సార్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

■ వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్





**ఏన్కూర్, నవభూమి, జూలై 8:** పేద ప్రజల ఆశాజ్యోతి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ప్రధాన సెంటర్లో గల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి పండ్లు పంచిపెట్టారు. అనంతరం స్థానిక రైతు వేదికనందు వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన మంచి పనులను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు మేడ ధర్మారావు, గుగులోతు లచ్చిరాం నాయక్, వీరు నాయక్, మాలోతు నరసింహారావు, చందమామ నరసింహారావు, భూక్యా లాలు నాయక్, భూక్య చందులాల్, వర శంకర ప్రసాద్, వాసిరెడ్డి నాగేశ్వరరావు, చిన్నస్వామి, ఆది నరసింహారావు, గుర్రం రవి, పెదబాబు, సైదులు, పంతగాని నరేష్, సాయి రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువు, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

■ అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

■ పెనుబల్లి మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్





**పెనుబల్లి, నవభూమి, జూలై 08:** విద్యార్థులు చదువు, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, పెనుబల్లి మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ పాఠశాలను మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి రెసిడెన్షియల్ పాఠశాలలో డార్మెటరీ రూమ్, కిచెన్, పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను విన్నారు. విద్యార్థులతో అదనపు కలెక్టర్ ఇంటరాక్ట్ అయ్యారు. విద్య బోధన ఎలా జరుగుతుంది, హాస్టల్ లో భోజనం నాణ్యత, వసతులు ఉన్నాయా, పారిశుధ్యం ఎలా ఉంది, యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు అందాయా వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాల ను వినియోగించుకుంటూ బాగా చదువుకోవాలని, విద్య ద్వారా జీవితంలో మంచి మార్పులు సాధ్యం అవుతాయని, గొప్ప స్థాయికి చేరుకునేందుకు అవకాశం లభిస్తుందని అన్నారు. విద్యార్థులు నాణ్యమైన ఆహారాన్ని స్వీకరించాలని, ప్రతిరోజు కొంత క్రీడలు వ్యాయామం కొరకు సమయం కేటాయించాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి రైతులను బెదిరింపులకు గురి చేయడాన్ని ఖండించండి

■ తెలంగాణ రైతు కూలీ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి డి పున్నంచంద్



**పాల్వంచ టౌన్ జూలై 8 నవభూమి ప్రతినిధి:** సాగులో ఉన్న ఆదివాసి రైతులను, గిరినేతర పేద రైతులను పాల్వంచ రూరల్ పోలీసులు అదుపులో తీసుకొని బెదిరింపులకు గురి చేస్తున్నారనితెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి డి. పున్నం చంద్. తీవ్రంగా ఖండించారు. మంగళవారం పాల్వంచ మండలం, పాండురంగాపురం రెవిన్యూ, ప్రభాత్ నగర్ శివారు లో సర్వేనెంబర్ 126/151, 126/152, 126/162, 126/11 రెవిన్యూ భూముల్లో నూకల దామోదర్ రెడ్డి, నూకల సుమిత్రా దేవి, లోకేందర్ రెడ్డి పేర్లు ఇప్పటికీ ఆన్లైన్ రికార్డుల్లో వస్తున్నప్పటికీ వారెవ్వరో కూడా ఈ ప్రాంతంలో ఎవరికి తెలియదన్నారు. ఎప్పుడు కూడా సాగులో లేక అడవిని తలపించే విధంగా ఉన్న ఆ భూములను భూమిలేని ఆదివాసి గిరిజన, గిరిజనేతర పేదలు 167 మంది గత రెండు దశాబ్దాలుగా చెట్లు, తుప్పలతో ఉన్న రెవిన్యూ భూమిని చదును చేసి సాగు చేస్తున్నారని తెలిపారు. ఆ భూమిపై కన్నేసిన అక్రమార్కులు సాగుదారులకు సంబంధం లేకుండా డబ్బు, రాజకీయ పలుకుబడిని ఉపయోగించి రికార్డుల్లో నమోదు చేయించుకునేందుకు అనేక కుట్రలు పన్నుతున్నారని, ఇప్పుడు కూడా భూభారతిలో దరఖాస్తు చేసుకున్నారనిఆయన పేర్కొన్నారు. ఇప్పుడు ఆదివాసీలు, పేదల ఆధీనంలో ఉన్న భూములను కాజేసేందుకు డబ్బు పలుకుబడి ఉపయోగిస్తూ పోలీసులకు తప్పుడు ఫిర్యాదులు ఇస్తూ తప్పుడు కేసులు పెట్టించేందుకు కుట్రలు చేస్తున్నారని, అందులో భాగంగానే ఈరోజు ఉదయం ఏడు గంటలకు వారి భూమి వద్ద గడ్డి శుభ్రం చేయుటకు వెళుతున్న సుమారు 30 మంది ఆదివాసి గిరిజనులను దారి మధ్యలోనే అడ్డగించిన పోలీసులు అక్రమంగా అదుపులోకి తీసుకుని, వారు ప్రయాణిస్తున్న రెండు ట్రాక్టర్లతోసహా పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి ఆదివాసీలను ఇక్కడ హక్కు లేదని మాట్లాడుతూ, సారపాక నుండి సూర్యాపేట నుండి వచ్చిన వారికి ఇక్కడ హక్కులు ఉంటాయని, మీపై కేసులు పెడతామని ఆ భూముల జోలికి వెళ్ళొద్దని బెదిరింపులకు గురి చేయడాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వెంటనే ఇలాంటి తప్పుడు పద్ధతులకు స్వస్తి పలకాలని గతంలో కూడా ఇప్పుడు కంప్లైంట్ పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్న వారు రాజీ ఒప్పందం చేసుకొని దానికి కట్టుబడి ఉండకుండా వివాదాలు సృష్టిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ఇలాంటి కుట్ర పద్ధతులు విడిచిపెట్టి సమస్యను సామరస్యంగా మాట్లాడుకుని పరిష్కరించుకునేందుకు వారు ముందుకు రావాలని ఆయన సూచించారు. అక్కడ సాగులో ఉన్న ఆదివాసీ గిరిజన, గిరిజనేతర పేదలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు




**తల్లాడ, నవభూమి, జూలై:8** తల్లాడలో వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా అపర భగీరథుడు, అభివృద్ధి ప్రదాత, చదువుకునే విద్యార్థులకు ఫీజులు మాఫీ చేసి విద్యార్థుల భవిష్యత్తుకు ఉజ్వల భవిష్యత్తును అందించారని. రాజు ఆరోగ్య శ్రీ ప్రవేశపెట్టి 108 వాహనాల ద్వారా ఎంతోమంది ప్రాణాలను నిలబెట్టిన ప్రాణదాత అని ఈ సందర్భంగా వైయస్సార్ అభిమానులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు.

## 10న దేవాలయంలో చండీ హెూమం



**పాల్వంచ టౌన్ 8 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం, కేశ్వాపురం – జగన్నాథపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) నందు మంగళవారం పౌర్ణమి రోజున నిర్వహించే చండీ హెూమం ఈనెల 10న గురువారం నిర్వహించనున్నారు. ఈ చండీ హెూమం జరిపించుకునే భక్తులకు అమ్మవారు ఆయురారోగ్య, అష్టైశ్వర్యములు కలుగుతాయని, ఆర్థిక బాధలు తొలగి, సుఖ సంతోషాలతో వర్ధిల్లుతారని వేదాలు చెబుతున్నాయన్నారు. చండీ హెూమంలో పాల్గొనే భక్తులు ముందుగా గానీ రూ.2516.00 రుసుము చెల్లించి టికెట్ పొందాలన్నారు. మీ గోత్ర నామములు నమోదు చేసుకొని, చండీ హెూమంలో పాల్గొన్న దంపతులకు శేషవస్త్ర ప్రసాదములతో పాటు ఉచిత అన్న ప్రసాదం ఏర్పాటు చేయనున్నారు. ప్రత్యక్షంగా పాల్గొనే అవకాశం లేనివారి పేర సంకల్పం చేసి హెూమం నిర్వహించనున్నారు. హెూమంలో పాల్గొనే భక్తులు సాంప్రదాయ దుస్తులు మగవారు ధోతి, కండువాను ధరించి, ఆడవారు చీర ధరించాలన్నారు. పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్ 6303408458 ల వారిని సంప్రదించాలని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజినీ కుమారి తెలిపారు

## రాష్ట్ర బిసి కార్పొరేషన్ చైర్మన్‌ను అభినందించిన అల్లాడి



**జూలురుపాడు, జూలై 08 (నవభూమి ప్రతినిధి)–** తెలంగాణ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఓ బి సి కమిటి రాష్ట్ర చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ను ఓబీసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఓ బీ సీ చైర్మన్, మండల పరిధిలోని కాకర్ల గ్రామానికి చెందిన అల్లాడి నరసింహారావు మంగళ వారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఆయనను శాలువతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా శ్రీ కాంత్ గౌడ్ మాట్లాడుతూ బి సి ల అభివృద్ధికి చిత్త శుద్ధితో పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. బి సి కులగనణ చేసి దేశానికే ఆదర్శంగా నిలిచిన రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలో బిసి లకు పెద్ద పీఠ వేసిన కాంగ్రెస్ పార్టీని స్థానిక సంస్థల ఎన్నికల్లో అఖండ మెజారిటీ తో గెలిపించే బాధ్యత తీసుకోవాలని అల్లాడి కి సూచించారు.

## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర

- ప్రభుత్వ గిరిజన ఉపాధ్యాయుడు బొల్లి సూర్యనారాయణకి ఘన సన్మానం
- సన్మానించిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు
- జి. బద్రు, చింత బుచ్చి రాములు







**పాల్వంచ టౌన్ జూలై 8 నవభూమి ప్రతినిధి:** సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జి. బద్రు, చింత బుచ్చి రాములు వారన్నారు. పాల్వంచ మండలం పెద్దమ్మ గుడి ముంతాజ్ ఫంక్షన్ హాల్ లో ఉపాధ్యాయుడు బొల్లి సూర్యనారాయణ – సహచరి వీరభద్రమ్మ లకు పదవి విరమణ సన్మాన సభకు ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల రేగళ్ల తండా ప్రధానోపాధ్యాయులు రమేష్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. పదవి విరమణ సన్మాన సభకు హాజరై వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం ప్రభుత్వ గిరిజన ఉన్నత పాఠశాల రేగళ్ల తండా గ్రామంలో ఉపాధ్యాయునిగా 31 సంవత్సరాలు పనిచేసి విద్యార్థులు గ్రామస్తుల మన్ననలు పొందారని వారు కొనియాడారు. విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాణతలు అని వారన్నారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం మండల విద్యాశాఖ అధికారి పి. కృష్ణయ్య దొర మాట్లాడుతూ అంకిత భావంతో పనిచేసిన బొల్లి సూర్యనారాయణ ఆదర్శంగా తీసుకోవాలని ఉపాధ్యాయులకు ఆయన సూచించారు. పదవి విరమణ అనంతరం శేష జీవితాన్ని ప్రజాసేవకు అంకితంచేయాలన్నారు. అనంతరం టీ ఎస్ టి డబ్ల్యూ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. రాములు నాయక్ మాట్లాడుతూ టీఎస్ టి డబ్ల్యూ టి యు సంఘానికి చేసిన సేవలను ఆయనతో ఉన్న అనుబంధాన్ని, వివిధ ప్రభుత్వ పాఠశాలలో గిరిజన గ్రామాలలో గిరిజన విద్యార్థులకు ఉపాధ్యాయులుగా ఆదర్శంగానిలిచారన్నారు. సన్మాన కార్యక్రమంలో టీఎస్ టి డబ్ల్యూ టి యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కారం సర్వేశ్వరరావు దొర, ఎన్ శంకర్ లు మాట్లాడారు. ఈ సన్మాన సభలో డి ఎస్ టి డబ్ల్యూ టి యు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎం. బాలు, ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల రేగళ్ల తండా ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు జి.హరి, ఉపాధ్యాయులు. ఆర్. కేదారేశ్వర రావు, సీనియర్ ఉపాధ్యాయులు వి.రఘు, టీఎస్ టి డబ్ల్యూ టి యు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్. కృష్ణ, రాజేంద్రప్రసాద్, ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల రేగళ్ల తండా ఉపాధ్యాయులు, టి ఎస్ టి డబ్ల్యూ టి యు సంఘ సభ్యులు, సన్మాన గ్రహీత బంధుమిత్రులు, స్నేహితులు, తదితరులు పాల్గొన్నారు

## వైయస్సార్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్





**ఏన్కూర్, నవభూమి, జూలై 8:** పేద ప్రజల ఆశాజ్యోతి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ప్రధాన సెంటర్లో గల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి పండ్లు పంచిపెట్టారు. అనంతరం స్థానిక రైతు వేదికనందు వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన మంచి పనులను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు మేడ ధర్మారావు, గుగులోతు లచ్చిరాం నాయక్, వీరు నాయక్, మాలోతు నరసింహారావు, చందమామ నరసింహారావు, భూక్యా లాలు నాయక్, భూక్య చందులాల్, వర శంకర ప్రసాద్, వాసిరెడ్డి నాగేశ్వరరావు, చిన్నస్వామి, ఆది నరసింహారావు, గుర్రం రవి, పెదబాబు, సైదులు, పంతగాని నరేష్, సాయి రోహిత్ పాల్గొన్నారు

## సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఆత్మహత్య

- భార్య పుట్టింట్లో ఉండగా ఘటన
- కేసు నమోదు చేసుకున్న పోలీసులు

**కూకట్‌పల్లి, జూలై 8 (నవభూమి ప్రతినిధి):** సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఒకరు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన కేపీహెచ్‌బీ కాలనీలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వడిగిశెని చైతన్య (35) అనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కేపీహెచ్‌బీలోని ఎల్.ఐ.జి. 43, ఫేజ్ 7 నివాసంలో ఉంటున్నాడు. ఈ ఏడాది ఏప్రిల్ 23న వడిగిశెని నాగ మౌనిక (31)తో చైతన్యకు వివాహమైంది. ఆషాఢమాసం సందర్భంగా జూన్ 21న మౌనిక పశ్చిమ గోదావరి జిల్లా, తాళ్ళపూడి మండలం, తిరుగడిమెట్టలోని తన పుట్టింటికి వెళ్ళింది. అప్పటి నుండి ఆమె తన భర్తతో తరచుగా ఫోన్‌లో మాట్లాడుతోంది. జూలై 7న రాత్రి 10 గంటల సమయంలో మౌనిక తన భర్తకు ఫోన్ చేయగా, చైతన్య నిరుత్సాహంగా, డల్‌గా మాట్లాడినట్లు ఆమె గుర్తించింది

## కరకవాగు హెమ్లాతండాలో బంజారాల శీత్ల పండుగ ఉత్సవం





**పాల్వంచ జులై 8 నవభూమి ప్రతినిది:** పట్టణ పరిధి లోని కరకవాగు హేమలతండ లో బంజారాల ఆరాధ్య తొలి పండగ అయిన శీతల పండుగను అంగరంగ వైభవంగా మంగళవారం నిర్వహించారు. పండగ సందర్భంగా గ్రామం లోని చిన్న పెద్ద అని తేడా లేకుండా ముఖ్యంగా మహిళలు, ఇంటి ఆడపడుచులు ఉదయాన్నే తల స్నానం చేసి, అదే కాలనీలో ఉన్న దేవత మూర్తులకి అత్యంత భక్తి శ్రద్ధలతో నైవేద్యం, బోనం కుండలతో గ్రామ వీధులలో అంగరంగ వైభవంగా డప్పు వాయిద్య లతో ఊరేగింపు నిర్వహించి, తమ మొక్కుల చెల్లించుకున్నారు. అనాది గా వస్తున్నటువంటి బంజారాల ఆచారం ప్రకారం తొలకరి చినుకులు మొదలైన నాటి నుండి వర్షాలు విరివిగా కురవాలని, పంటలు పండాలని, గ్రామం పాడిపంటలతో, సుఖశాంతులతో, అష్టైశ్వర్యాలతో అందరూ చల్లగా ఉండాలని గ్రామదేవతని వేడుకున్నారు. ఇంత టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న గాని ఆచార సంప్రదాయాలను మర్చిపోకుండా నేటి తరం కూడ సంబరంగా వేడుకలు నిర్వహించటాన్ని ఆ గ్రామంలో ఉన్న పెద్దలు ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి ఆచారాలు కొనసాగించాలని మానవతా సంబంధాలు బాంధవ్యాలు మెరుగుపడతాయని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అజ్మీరా రమేష్ నాయక్, ఝాన్సీ, సునీత దేవి, శ్రీహరి, రాజేష్, తేజ, మధు నాయక్, రవి, ధనుశ్రీ, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

## ములకలపల్లి మండలంలో ఎమ్మెల్యే జారే జన్మదిన వేడుకలు



**ములకలపల్లి జులై 8 నవభూమి:** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ రావు, గాడి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది. మండల వ్యాప్తంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించటం జరిగింది. మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు పాల్గొని ఎమ్మెల్యే కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ రావు, గాడి తిరుపతిరెడ్డి, పాలకుర్తి సుమిత్, కారం సుధీర్, పర్షక ప్రసాద్, శనగపాటి రవి, దుగ్గి సంపత్, నల్లి రాము, కొండ్రు భాస్కర్, మిర్యాల అవినాష్, మేకల రాజేష్, శనగపాటి అంజి, కొప్పుల రాంబాబు, సురభి రాజేష్, ఖాదర్, బుగ్గారపు బుజ్జన్న, అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు







**తల్లాడ, నవభూమి, జూలై 8:** తల్లాడ పట్నం నందు ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి ప్రజలందరికీ సీట్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం తల్లాడ రింగ్ రోడ్ సెంటర్లో గల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వైయస్సార్ ని స్మరించుకుంటూ పేద ప్రజల జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడని. ఇల్లు లేని ఎంతోమందికి నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళను ఏర్పాటు చేసి పునరావాసాన్ని కల్పించాడు. ఎంతోమంది పేద విద్యార్థులకు ఫీజులను మాఫీ చేయించాడు. వ్యవసాయదారులకు రుణమాఫీ చేయించాడు. ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టి 108 వాహనాల ద్వారా ఎంతో మంది ప్రాణాలను నిలబెట్టి ప్రతి ఒక్క మనిషిలో ప్రాణదాతగా నిలిచారని. వారు కొనియాడారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులకు అభిమానులకు ఈ సందర్భంగా వివరించారు ఈ కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి అభిమానులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలు పరిష్కరించాలి

- ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలి
- సైబర్ నేరాలపై అప్రమత్తం చేస్తూ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి
- 3టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం జులై 8 నవభూమి ప్రతినిధి:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మంగళవారం కొత్తగూడెం 3టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ముందుగా కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ పుష్పగుచ్ఛం అందించి జిల్లా ఎస్పీ కి స్వాగతం పలికారు. సిబ్బంది నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్ ను ఎస్పీ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో వర్టికల్స్ వారీగా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా వారి పనితీరు గురించి పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. డయల్ 100 కు ఫోన్ రాగానే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలవాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ తో పాటు అధికారులు, సిబ్బంది మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, సీఐ శివ ప్రసాద్, ఎస్సైలు పురుషోత్తం, విజయ కుమారి, సిబ్బంది పాల్గొన్నారు










## కొత్తగూడెం మండలంలోని అన్ని పాఠశాలలకు, దేశ ప్రముఖుల పటాలు అందజేసిన ఎంఈఓ



**కొత్తగూడెం జులై 8 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం మండలంలో గల సకల ప్రభుత్వ పాఠశాలలకు దేశ ప్రముఖులతో కూడిన పటాన్ని కొత్తగూడెం మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభుదయాల్ మంగళవారం అందజేశారు. చదువుతోపాటు దేశ ప్రముఖులు చేసిన సేవలను వారి ఉన్నత వ్యక్తిత్వాన్ని విద్యార్థులకు తెలియజేస్తూ దేశభక్తి భావాలతో పాటు, జాతీయ సమైక్యత విలువలను పెంపొందించాలని కోరారు. సదరు చిత్ర మాలికలో సూక్తులను ముద్రించారు. చదువుతోపాటు సంస్కారం, భావ సమైక్యత జాతీయ భావాలను పెంపొందించాలన్నారు. వారం వారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తూ మహాత్ములు మహానుభావులు చేసిన గొప్ప సేవను వారి మూర్తిమత్వ లక్షణాలను వివరిస్తూ ఈ విద్యార్థుల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాలల హెచ్ఎం లు, సిఆర్పిలు ఎంఆర్సిసి సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా జన సంఘ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



**తల్లాడ, నవభూమి, జూలై 8:** తల్లాడ మండలం మల్లారం గ్రామంలో అమ్మ పేరు మీద ఒక మొక్క నాటాలని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు బిజెపి తల్లాడ మండల శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని బిజెపి తల్లాడ మండల శాఖ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గాదరి కృష్ణారావు, మండల ప్రధాన కార్యదర్శి రాయల్ రమేష్, పెరిక కిరణ్, ఉపాధ్యక్షుడు గొల్లమందల నరేష్, మండల నాయకులు సంగీతం సాయి చంధ్, ఛౌడ నాగేశ్వరరావు నాగేశ్వరరావు, చల్లా నరేష్, కటికి నరసింహారావు,కాలసాని పుల్లారావు తదితరులుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## నవోదయ విద్యాలయానికి భూమి అప్పగించిన తహసిల్దార్

**అశ్వాపురం జూలై 8 నవభూమి:** అశ్వాపురం మండలం బిజీ కొత్తూరు గ్రామంలో ఏర్పాటు చేయనున్న జవహర్ నవోదయ విద్యాలయానికి మంగళవారం తాసిల్దార్ ఆధ్వర్యంలో సర్వే చేసి నవోదయ అధికారులకు భూమి పత్రాలు అందజేయడం జరిగింది. త్వరలో నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు అధికారులు తెలియజేశారు.



# పిల్లలతో తల్లిదండ్రులు స్నేహ పూర్వకంగా మెలగాలి

- జిల్లా విద్యాధికారి వేంకటేశ్వరచారి





**పాల్వంచ జులై 8 నవభూమి ప్రతినిది:** పిల్లలతో తల్లిదండ్రులు స్నేహ పూర్వకంగా మెలగాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వరచారి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వికలాంగుల కాలనీ లోగల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొన్న జిల్లా విద్యాధికారి ఎం వేంకటేశ్వరచారి మాట్లాడుతూ ప్రతి రోజు పాఠశాలలో జరిగే కార్యక్రమాల గురించి పిల్లలతో చర్చించి, హెూంవర్క్ క్లాస్ వర్క్ పూర్తి చేశారా లేదా అని తెలుసుకొని, పిల్లలతో స్నేహ పూర్వకంగా మెలగాలి అని తల్లిదండ్రులను కోరారు.

పిల్లల కొరకు ప్రత్యేకంగా ఇంట్లో చదవడానికి ఒక ప్రదేశాన్ని ఏర్పాటు చేయాలని, విద్యార్థులు ప్రశాంతంగా చదవడానికి అనువైన వాతావరణాన్ని కల్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. చదువుకునే సమయంలో టీవీ శబ్దం తగ్గించాలని, మొబైల్ ఫోన్ వినియోగాన్ని నివారించాలన్నారు. అదేవిధంగా పిల్లలు మొబైల్ ఉపయోగించే సమయంలో తల్లిదండ్రులు వారిని పర్యవేక్షణ చేయాలని కోరారు. విద్యార్థులను ప్రతి రోజు పాఠశాలకు పంపించాలని, వారు స్నానం చేసి, శుభ్రంగా, యూనిఫారంతో పాఠశాలలో హాజరయ్యేలా చూసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చేపట్టిన కిచెన్ గార్డెన్ అమలు, డిజిటల్ పాఠాల కోసం ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ వినియోగం, ఉచిత యూనిఫామ్‌లు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌ల పంపిణీ, ఏపీసీ ద్వారా పరిశుభ్రంగా, ఆరోగ్యంగా మధ్యాహ్న భోజనం అందజేయడం పట్ల తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి యస్.కె. సైదులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో అత్యధిక విద్యార్హతలు కల్గిన ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించడానికి సిద్ధంగా ఉన్నారని, వారి జ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని పిల్లలకు కావలసిన నాణ్యమైన విద్యను వారికి అందించేందుకు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం సమాజంలో ప్రముఖ పాత్ర వహిస్తున్న ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, కృత్రిమమేథ ను ప్రభుత్వ పాఠశాలలోని పిల్లలకు కూడా అందుబాటులోకి తీసుకొని వచ్చి, వారి ఉజ్వల భవిష్యత్ కు పభుత్వం పునాదులు వేస్తుందన్నారు. అదే విధంగా వనమహోత్సవంలో భాగంగా ప్రతి పాఠశాలలో అధిక సంఖ్యలో మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు రామక్రిష్ణ, ఏపీసీ సభ్యులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కొన్ని కార్మిక సంఘాలు తలపెట్టిన ఒకరోజు సమ్మెకు దూరంగా ఉండండి

- విధులకు హాజరు కండి - లక్ష్య సాధనలో సహకరించండి
- డైరక్టర్ (పి.పి) కే.వెంకటేశ్వర్లు, డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు





**కొత్తగూడెం జులై 8 నవభూమి ప్రతినిధి:** కొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో జూలై 9వ తేదీన దేశ వ్యాప్తముగా తలపెట్టిన ఒకరోజు సార్వత్రిక సమ్మెకు సింగరేణి ఉద్యోగులు దూరంగా ఉండాలని, బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా కొరకు ఎటువంటి ఆటంకం కలుగ కుండా చర్యలను తీసుకోవాలని డైరక్టర్ (పి.పి) కే.వెంకటేశ్వర్లు, డైరక్టర్(పా)గౌతమ్ పొట్రు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భముగా డైరక్టర్ (పిపి) కే.వెంకటేశ్వర్లు, డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు సింగరేణి ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ కొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో జూలై 9వ తేదీన ఒకరోజు సమ్మెకు పిలుపునిస్తూ సింగరేణి కార్మికులు కూడా దీనిలో పాల్గొనాలని పిలుపునిచ్చాయి. కానీ గమనించాల్సిన విషయం ఏమిటంటే ఈ సమ్మె డిమాండ్లలో అత్యధికం సింగరేణి కార్మికులకు సంబంధించినవి కావని, సింగరేణి యాజమాన్యం తీర్చగలిగినవి కూడా కావని, సింగరేణి సంస్థ పరిధిలోని సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం కలదు అని తెలిపారు.

ఇప్పటికే వివిధ కారణాల వలన ఈ ఆర్థిక సంవత్సరం లో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి మరియు ఓవర్ బర్డెన్ తొలగింపు లలో కొంత వెనకబడి ఉన్నామని, ఈ సమయంలో లక్ష్యసాధనకు ప్రతిరోజు సాధించే ఉత్పత్తికూడా ఎంతో తోడ్పాటునందిస్తుందని అదే విధముగా నిరంతరాయముగా విద్యుత్ సరఫరా జరగడానికి మనం నిర్దేశించిన ఉత్పత్తి సాదిస్తూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మనం ఒక్కరోజు సమ్మె చేస్తే సంస్థ నష్ట పోయే ఉత్పత్తి విలువ సుమారు రూ.76 కోట్లు ఉంటుంది అని అలాగే కార్మికులు సుమారు రూ.13.07కోట్ల వేతనాలు కోల్పోతారని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం 2024-25లో 69.01 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, 65.27 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా జరిగినది. లాభాల బోనస్, పిఎల్ఆర్ బోనస్లు ఉద్యోగులకు చెల్లించడం జరుగుతున్నది. వివిధ సంక్షేమ పథకాలను కూడా అమలు చేయడం జరుగుతున్నది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు (జులై 1వ తేదీ) మనం 16.26 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించాం. ఈ ఆర్థిక సంవత్సర(2025-26) ఉత్పత్తి లక్ష్యమైన 72 మిలియన్ టన్నులకు గాను జూలై 1వ తేదీ వరకు 22.4 % మాత్రమే ఉత్పత్తి సాధించాం అని తెలిపారు. కావున జూలై 9వ తేదీన తలపెట్టిన సార్వత్రిక సమ్మెకు దూరంగా ఉండి విధులకు హాజరయి 2025-26 ఆర్థిక సంవత్సర ఉత్పత్తి లక్ష్య సాధనకు కృషి చేయాలని ఈ సంధర్భముగా విజ్ఞప్తి చేశారు. అనంతరం అన్నీ ఏరియాల జనరల్ మేనేజర్లతో బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా కొరకు ఎటువంటి ఆటంకం కలుగ చర్యలను తీసుకోవాలని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిఎం(పర్సనల్) ఐఆర్, పిఎం కవితా నాయుడు, జిఎం (సెక్యూరిటీ) సిహెచ్.లక్ష్మినారాయణ, అన్నీ ఏరియాల జనరల్ మేనేజర్లు, డిజిఎం (ఐఆర్ వింగ్) లు కే.అజయ్ కుమార్, వైవిఎల్ వరప్రసాద్, బి.రాజగోపాల్, ఎస్ఓ టు జిఎం సెక్యూరిటీ జే. వేణు మాధవి సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సైన్ పాల్గొన్నారు.

నవభూమి



# విత్తన సేకరణలో ఉత్తమ పాఠశాల ఎంపీపీ ఎస్ టేకులబంజర



**కొత్తగూడెం జులై 8 నవభూమి ప్రతినిధి:** పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపులో భాగంగా విత్తన సేకరణ మండల స్థాయి పోటీలో చంద్రుగొండ జడ్పీహెచ్ఎస్ నందు ఏర్పాటు చేయగా, జడ్.పి.హెచ్.ఎస్ పోకలగూడెం నుండి కాంప్లెక్స్ స్థాయిలో గుర్రాయిగూడెం ప్రాథమిక పాఠశాల చంద్రగుండ కాంప్లెక్స్ లో అంబేద్కర్ కాలనీ ప్రాథమిక పాఠశాల, రేపల్లెవాడ కాంప్లెక్స్ లో టేకుల బంజర పాఠశాల ప్రధమ స్థానంలో నిలిచాయి. మండల స్థాయిలో ఏర్పాటు చేసినటువంటి విత్తన సేకరణలో టేకుల బంజర ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు టి.విజయమ్మ విద్యార్థులు కలిసి 250 రకాలకు పైగా విత్తనాలను సేకరించి ప్రథమ స్థానంలో నిలిచారు. కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఎండి. వాజిద్. ఎం. సూరయ్య, బి రామచందర్ ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ఎంపికైన టేకులబంజర పాఠశాలకు కలెక్టర్ రూ.5వేలు నగదు బహుమతి అందించనున్నారు. కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, ఎం ఐ ఎస్. కోఆర్డినేటర్ ప్రవీణ్, సిఆర్పి సేవ్య పాల్గొన్నారు. మండల స్థాయిలో గెలుపొందినటువంటి టీ. విజయమ్మ ను, కాంప్లెక్స్ స్థాయిలో బి.ప్రవీణ, ఎన్ వెంకటేశ్వర్ల ను అభినందించారు

# కోయకట్టు గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు కోసం పరిశీలించిన ఎంఈఓ

**పాల్వంచ జూలై 8 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ మండలంలోని అటవీ ప్రాంతంలో గల కోయ గట్టు గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ప్రభుత్వం మంజూరు చేసింది. దీనికి సంబంధించి ఆ గ్రామాన్ని మంగళవారం మండల విద్యాశాఖ అధికారి శ్రీరామ్ మూర్తి అట్టి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో పాఠశాల ఎక్కడ ఏర్పాటు చేయాలనే దానిపై గ్రామస్తులతో కలిసి గ్రామం మొత్తం కలియ తిరిగారు. గ్రామంలో ఎక్కడ పక్కా ఇల్లు లేకపోవడంతో తాత్కాలికంగా గ్రామస్తులు ఏర్పాటు చేసుకున్న ఒక పూరిపాకను పరిశీలించారు. గ్రామస్తులు ఏర్పాటు చేసుకున్న పూరిపాకలోనే ప్రస్తుతానికి తాత్కాలికంగా పాఠశాలను ఓపెన్ చేసే విధంగా గ్రామస్తులతో మాట్లాడారు. ఆ పాకను శుభ్రం చేసి సిద్ధంగా ఉంచాలని ఎంఈఓ గ్రామస్తులకు సూచించారు. వారం లోపు మంజూరైన ఈ పాఠశాలకు ఉపాధ్యాయుడిని కేటాయించి పాఠశాలను ప్రభుత్వ ఉన్నతాధికారుల సమక్షంలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు ఎంఈఓ తెలిపారు. ఎంఈఓ తో పాటు సిఆర్పి శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుధాకర్, రమేష్ బిక్షం తదితరులు పాల్గొన్నారు





# విధులకు హాజరుకండి - లక్ష్యసాధనలో సహకరించండి

**కొత్తగూడెం, జులై 9,నవభూమి ప్రతినిధి:** నేడు 9వ తేదీ బుధవారం తలపెట్టిన ఒక రోజు దేశ వ్యాప్త సమ్మెకు సంబందించి నిర్వహించిన సమీక్షాలో బాగంగా కొత్తగూడెం ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి మరియు కాంట్రాక్ట్ ఉద్యోగులకు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు సమ్మెలో పాల్గొనద్దని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ కొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో దేశవ్యాప్త సమ్మె జులై 9వ తేదీ నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మన సింగరేణిలో కూడా ఒకరోజు సమ్మెకు పిలుపినిచ్చిన నేపథ్యములో గమనించవలసిన విషయం ఏమిటంటే ఈ సమ్మె డిమాండ్లలో అత్యధికం సింగరేణి కార్మికులకు సంబంధించినవి కావు, సింగరేణి యాజమాన్యం తీర్చగలనవి కూడా కావు. సింగరేణి సంస్థ పరిధిలోని సమస్యలు ఏమైనా ఉంటే చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం కలదు. అటువంటి అప్పుడు మన కార్మికులు ఈ సమ్మెలో పాల్గొనవలసిన అవసరం లేదు. కాబట్టి ఆలోచించండి. వివిధ కారణాల వలన ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన




బొగ్గు ఉత్పత్తి మరియు ఓవర్ బర్డెన్ తొలగింపులో కొంత వెనకబడి ఉన్నాము. ఈ జులై, ఆగస్టు నెలలో వర్షాల ప్రభావం వల్ల ఓపెన్ కాస్ట్ మైన్ లలో బొగు ఉత్పత్తికి అంతరాయం కలుగుతుందన్న విషయం మీకు తెలిసిందే. ఈ సమయంలో లక్ష్యసాధనకు ప్రతిరోజు సాధించే ఉత్పత్తి ఎంతో తోడ్పడుతుంది. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరగడానికి బొగ్గు అవసరం కాబట్టి మన ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించుటలో కృషి చేస్తూ ఒకరోజు సమ్మెలో పాల్గొనకుండా విధులకు హాజరు కావాలని తెలియజేశారు.

# ఘనంగా వైయస్అర్ జయంతి వేడుకలు

## ■ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో

**అశ్వాపురం జులై 8 నవభూమి:** అశ్వాపురం మండల కేంద్రములో గల కాంగ్రెస్ పార్టీ (ఓరుగంటి వీరయ్య భవనం) కార్యాలయంలో మంగళవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి భౌతికంగా లేకపోయినా ఆయన ప్రవేశ పెట్టిన ద్వారా ప్రజల గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. మహానేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.ఆర్ రాష్ట్ర సీఎంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన సేవలు అమోఘం అని అన్నారు. ఆయన సీఎంగా ఉన్న రోజులు ఆయన రూపొందించిన పథకాలు దేశానికే దిక్సూచీల మారాయని, ముఖ్యంగా రైతులకు ఉచిత విద్యుత్ పథకం, రైతులకు ఏక కాలంలో పంట రుణమాఫీ, 104, 108 అత్యవసర వైద్య సేవలు, ఆరోగ్య శ్రీ, విద్యార్థులకు ఫీజ్ రీ-ఇంబార్సుమెంట్ పథకం ద్వారా పేదలకు ఉన్నత విద్యను అందించడం, అర్హత కలిగిన ప్రతి వారికి ఇందిరమ్మ ఇండ్లు పథకం, ఇందిర జల ప్రభ ద్వారా



పేదలకు బోర్లు వేయించడం లాంటి అత్యున్నత పథకాలతో దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆత్మ గౌరవాన్ని పెంచి, దేశం మొత్తం గర్వించదగ్గ నాయకుడిగా మన్ననలు పొందాడని కొనియాడారు. ఆయన వ్యూహాత్మకంగా, ప్రతిష్టాత్మకంగా, ప్రణాళిక బద్ధంగా చేసిన ప్రతి ఒక్క పథకం విజయవంతం అయి పేదల పాలిట పెన్నిధి వై.ఎస్.ఆర్. అయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, తూము పెద్ద రాఘవులు, ఆవుల రవి, భద్రారెడ్డి, తెల్లం వీరభద్రం,శబట్టా సత్యనారాయణ, బరాసు సంపత్, గొల్లపల్లి నరేష్, రావులపల్లి నరసింహారావు, కృష్ణమాచారి, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# పిల్లల సంరక్షణ మన అందరి బాధ్యత

## ■ కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం జూలై 8 నవభూమి ప్రతినిధి:** జిల్లా బాలల సంరక్షణ యూనిట్ డి సి పి యు సమావేశాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన మంగళవారం ఐడిఓసి లో నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా ఉండాలని, మారుమూల ప్రాంతాల ప్రజలకు దీనిపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని కోళ్ల ఫామ్స్,ళఇటుక బట్టీలు,షాపింగ్ మాల్ లో తదితర అన్నిచోట్ల తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.మణుగూరులో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ గృహం జిల్లా కేంద్రంకి దూరంగా ఉండటం వలన పర్యవేక్షించడానికి అనువుగా లేదని జిల్లా కేంద్రంలో కొత్తగూడెంలో బాలల సంరక్షణ గృహం ఏర్పాటుకు ప్రణాళికల రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం మణుగూరు లో ఉన్న బాలల సంరక్షణ గృహమును సిడిపిఓ కార్యాలయంగా మార్చాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని బాలల సంరక్షణ గృహంలో పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని,సంరక్షణ గృహాలలో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారానికి చేపట్టవలసిన చర్యలపై వారంలోగా సమగ్ర నివేదిక అందించాలని వెంటనే సమస్యలు పరిష్కరిస్తాము అన్నారు.సంరక్షణ గృహాలలో పిల్లల ఆరోగ్యపై శ్రద్ధ చూపించాలని, ఏదైనా పెద్ద ఆరోగ్య సమస్యలు పిల్లలకు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పిల్లలకు నెలకి ఒకసారి




వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో బాల్య వివాహాలు అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థినిల హాజరు పర్యవేక్షించాలని ఎవరైతే పది రోజుల కంటే ఎక్కువ సెలవులు ఉన్నాయో విద్యార్థినిలను ఆరోగ్య సమస్య లేదా వివాహం ఏమైనా జరిగిందా అని విచారణ చేపట్టాలని అధికారులు ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పిల్లల సంరక్షణ చేపట్టాలని,పిల్లల సంరక్షణ మన అందరి బాధ్యత అని ఆయన అన్నారు. జిల్లాలో ఎన్ని పోక్సో కేసులు నమోదయ్యాయి, జిల్లా స్థాయి, మండల, గ్రామ స్థాయిలలో నమోదు అయిన కేసుల పూర్తి వివరాలను వారం రోజులలోగా నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ నివేదికల ద్వారా ఏ ప్రాంతంలో అయితే ఎక్కువ పోక్సో కేసు నమోదు అయ్యాయో ఆ ప్రాంతంలో అవగాహన సదస్సులు, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి చర్యలు చేపడతామని కలెక్టర్ అన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ కు వచ్చే ఫిర్యాదుల ను జిల్లా,మండల గ్రామ స్థాయిలో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా చైల్డ్ హెల్ప్ లైన్ అధికారులు ప్రతి నెల మొదటి వారంలో జిల్లాలోని అన్ని పాఠశాలలు, హాస్టల్స్ ల హెడ్మాస్టర్లు, వార్డెన్ లకు ఫోన్ చేసి పాఠశాలలో ఎవరైనా లైంగిక వేధింపులకు గురి అయ్యారా, ఉపాధ్యాయులు పిల్లలను కొట్టడం వంటి చర్యలకు పాల్పడుతున్నారా అని అడిగి, విద్యార్థుల పూర్తి బాధ్యత హెడ్మాస్టర్ లది, హాస్టల్ వార్డెన్ లదే అని స్పష్టం చేయాలన్నారు. ఎవరైనా అటువంటి చర్యలకు పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. అనంతరం చైల్డ్ హెల్ప్ లైన్ 1098 పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి జయలక్ష్మి, సిపిఓ సంజీవరావు, మహిళా శిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి లెనీనా, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిరా, ఐటీ కోర్ సిఐ రాము సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మందడపు వెంకటేశ్వర్లు మృతి సిపిఐ పార్టీకి తీరనిలోటు

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు




**అశ్వాపురం జులై 8 నవభూమి:** అశ్వాపురం మండలం మిట్టగూడం గ్రామానికి చెందిన సిపిఐ మండల సీనియర్ నాయకులు, మందడపు వెంకటేశ్వర్లు మరణించిన విషయం తెలుసుకుని మంగళవారం వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి అరుణ పతాకం కప్పి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అశ్వాపురం మండలం కార్యదర్శి అనంతనేని సురేష్, ఏఐటీయూసీ మండలం అధ్యక్షులు రాయపూడి రాజేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అక్కినపల్లి నాగేంద్రబాబు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి, ఈనపల్లి పవన్ సాయి, సిపిఐ మండల సహాయ కార్యదర్శిలు కొండపర్తి ప్రసాద్, కొత్తపల్లి సత్యనారాయణ, వాంకుడోత్ బాలాజీ, ఉకే వెంకటేశ్వర్లు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు: అశ్వాపురం ఎస్ఐ మధు ప్రసాద్



**అశ్వాపురం జులై 8 నవభూమి:** అశ్వాపురం మండలంలోని బిజీ కొత్తూరు స్టేజి వద్ద ఎస్సై మధు ప్రసాద్ తన సిబ్బందితో మంగళవారం వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మధు ప్రసాద్ మాట్లాడుతూ వాహనదారులు మద్యం త్రాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పని 80 శాతం ప్రమాదాలు మద్యం తాగి వాహనాలు నడపడం వలనే జరుగుతున్నాయని అలాగే వాహనదారులు తమ సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. మైనర్లకు వాహనాలను తల్లిదండ్రులు ఇవ్వవద్దని, అలాగే సరైన పత్రాలు లేని వాహనాలను, నంబర్ ప్లేట్లు లేకుండా రోడ్డు పై నడిపిస్తే సీజ్ చేస్తామని తెలిపారు. అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, వాహనాలకు ఉన్న పెండింగ్ చలాన్లు కట్టివేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# బిల్ కలెక్టర్ల సేవలు ప్రశంసనీయం : మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి

**పఠాన్ చెరు – నవభూమి ప్రతినిధి–** గత 30 సంవత్సరాలుగా అంకితభావం తో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేస్తున్న బొల్లారం మున్సిపల్ బిల్ కలెక్టర్ల సేవలు ప్రశంసనీయమని మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపాలిటీలో బిల్ కలెక్టర్లుగా నారాయణ, మహబూబ్ అలీ ఉద్యోగ విరమణ సభలో మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి పాల్గొని వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం చంద్రారెడ్డి మాట్లాడుతూ బిల్ కలెక్టర్లుగా అంకితభావంతో 30 ఏళ్లుగా సేవలు అందించడం గొప్ప విషయం అన్నారు. ప్రజలతో సత్సంబంధాలను కొనసాగిస్తూ సమస్యల పరిష్కారానికి వారు చేసిన కృషి ఎనలేనిది అన్నారు.

# శోక సంద్రంలో సారపాక - బ్రహ్మారెడ్డికి ఘన నివాళి

- ఉమ్మడి జిల్లా నుండి తరలివచ్చిన ట్రస్మా నాయకులు
- భద్రాచలం, మణుగూరు డివిజన్‌లలో పాఠశాలల బంద్ సంపూర్ణం
- కొత్తగూడెం ప్రభుత్వ మెడికల్ కళాశాలకు బ్రహ్మారెడ్డి పార్థివ దేహం





**బూర్గంపాడు జులై 8 నవభూమి ప్రతినిధి:** ఆయన కన్న తండ్రి కాదు, అయినా అంత కంటే ఎక్కువగా బోరున విలపిస్తున్నారు ఆ పాఠశాల మహిళా ఉపాధ్యాయులు. ఒక మనిషికి ఇంతకంటే ఏం కావాలి! కోట్లు పెట్టి కొనగలరా ఇంతటి ప్రేమాభిమానాలను. వెళ్ళేటప్పుడు తీసుకుని వెళ్ళేది ఈ ప్రేమాభిమానాలే తప్ప కోట్ల డబ్బును కాదని అంటున్నారు అక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరూ. ఇదెక్కడో కాదు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలోని సంఘటన. 66 సంవత్సరాల వయస్సు ఉన్న సానికొమ్ము బ్రహ్మారెడ్డి గత నాలుగు దశాబ్దాలుగా ప్రగతి విద్యా నికేతన్ ప్రైవేటు పాఠశాలను నడుపుతూ వేల మంది విద్యార్థులను ప్రయోజికులను చేశారు. ఎందరో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించారు. అంతటి మహానుభావుడైన బ్రహ్మారెడ్డి వృద్ధాప్యం, అనారోగ్యంతో సోమవారం రాత్రి మరణించారు. ఆయన మరణ వార్త తెలిసి కడసారి చూసేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి అనేక మంది తరలివచ్చి ఘనంగా నివాళులు అర్పించారు. పాఠశాల మహిళా ఉపాధ్యాయులు బ్రహ్మారెడ్డి పార్థివ దేహంపై పడి బోరున విలపిస్తున్న తీరు అక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించింది. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు లు వచ్చి నివాళులు అర్పించి విద్యా రంగంలో బ్రహ్మారెడ్డి సేవలను కొనియాడారు. బ్రహ్మారెడ్డి భార్య, కుమారుడు చైతన్య, కూతురు లను పలకరించి తమ సానుభూతిని తెలియజేశారు.





బ్రహ్మారెడ్డి మృతికి సంతాప సూచకంగా భద్రాచలం, మణుగూరు డివిజన్ లలో ప్రైవేటు పాఠశాలలు స్వచ్ఛందంగా సంపూర్ణ బంద్ పాటించారు. భద్రాచలం డివిజన్ ట్రస్మా నాయకులు రవి కుమార్, శ్రీధర్ రెడ్డి, రమణ, కేశవ్, బి ఎన్ ఆర్, కిషోర్, రాంబాబు, రమేష్, పాషా, చక్రధర్ తదితరులు నివాళులు అర్పించారు. ఖమ్మం నుండి ట్రస్మా ఫౌండర్ చైర్మన్ కేసా వీరన్న, ఫెమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు, ట్రస్మా ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుర్రం కాంతారావు, కోశాధికారి నాసరయ్య, మాజీ కార్యదర్శి ఇస్మాయిల్ తదితరులు సారపాక వచ్చి బ్రహ్మారెడ్డి కి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ట్రస్మా సీనియర్ నాయకులు తుమ్మలపల్లి ప్రసాద్, మార్గదర్శిని హైస్కూల్ డైరెక్టర్ లు యాదగిరి రాంబాబు, అర్వపల్లి రాధాకృష్ణ, మాస్టర్ మైండ్ హైస్కూల్ కరస్పాండెంట్ సర్వేశ్వరరావు లు నివాళులు అర్పించారు. పాల్వంచ డివిజన్ నుండి ట్రస్మా నాయకులు కృష్ణ, ముర్తుజా, సోందు సాహెబ్, రాజు, సుమ వెంకటేశ్వరరావు తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు. కొత్తగూడెం డివిజన్ నుండి ట్రస్మా నాయకులు విజయ్ బాబు, జ్ఞానా వెంకన్న, జో, బాసిత్, త్రివేణి మురళి తదితరులు బ్రహ్మ రెడ్డి కి నివాళులు అర్పించి ఆయన సేవలను కొనియాడారు. అశ్వారావుపేట డివిజన్ ట్రస్మా నాయకులు చలపతి, రాంబాబు, ప్రవీణ్ తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు. మణుగూరు డివిజన్‌లోనూ బ్రహ్మారెడ్డి మరణానికి సంతాప సూచకంగా పాఠశాలల బంద్ పాటించి, సారపాక వచ్చి బ్రహ్మారెడ్డి కి నివాళు లు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో ఎక్స్ లెంట్ యూసఫ్, మధు సూదన్ రెడ్డి, అరవింద్, ప్రతాపరెడ్డి, శ్రీనివాస్, చంద్రమౌళి తదితరులు ఉన్నారు. ట్రస్మా రాష్ట్ర ప్రధానకార్యదర్శి రమేష్ రావు, చీఫ్ అడ్వైసర్ నారాయణరెడ్డి, జిల్లా అధ్యక్షులు బండి లక్ష్మణ్ తదితరులు బ్రహ్మారెడ్డి కి నివాళు లు అర్పించి ఆయన సేవలను కొనియాడారు. అందరి సందర్శనం అనంతరం బ్రహ్మారెడ్డి పార్థివ దేహాన్ని కొత్తగూడెం ప్రభుత్వ మెడికల్ కళాశాలకు ఇవ్వడం జరిగింది

# ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన అన్ని పోస్టులను భర్తీ చేయాలి

- ఏఐవైఎఫ్ నాయకులు సాధన పల్లి సతీష్



**భద్రాచలం జూలై 9 నవభూమి ప్రతినిధి:** అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ భద్రాచలం జిల్లా కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు అఖిల భారత యువజన సమాఖ్య లో భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో ఉన్నటువంటి డాక్టర్ పోస్టులను, నర్సు పోస్టులను అదేవిధంగా 100 పడకల ఆసుపత్రికి ఇంకా అవసరమైనటువంటి పోస్టులన్నీ కూడా భర్తీ చేసి భద్రాచలం ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఏరియా ఆసుపత్రి సూపరెంటెంట్ కి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ సాధన పల్లి మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గం సరిహద్దులుగా ఉన్నందువల్ల భద్రాచలం ఆసుపత్రికి ఎక్కువగా ప్రజలు వైద్య సేవలు కోసం వస్తున్నారని వీరికి మెరుగైన వైద్య సేవలు ప్రభుత్వ నుంచి అందించేలా జిల్లా మంత్రులు సర్వ చూపాలని కోరారు. అంతేకాకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో నలుగురు డాక్టర్స్ పోస్టులు భర్తీ చేయాలని ఒక డెర్మటాలజిస్ట్ పోస్ట్ ను కూడా భర్తీ చేయాలని, అదనముగా 20 మంది నరస పోస్టులను మంజూరు చేయాలని ఓపి సంబంధించి రిసెప్షన్ కి మూడు పోస్టులు ఇవ్వాలని, శానిటేషన్ వర్కర్స్ కి ప్రతి నెల వేతనం మంజూరు చేయాలని అధికారులను కోరడం జరుగుతుంది. జిల్లా మంత్రులు జిల్లా అధికారులు, జిల్లా వైద్య అధికారులు అందరూ స్పందించి వెంటనే వర్షాకాలంలో భద్రాచలం నియోజకవర్గం లో మరియు మలేరియా లాంటి విష జ్వరాలు రాకుండా స్వచ్ఛరమే చర్యలు చేపట్టాలని ఏఏవైఎఫ్ గా కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కొక్కిరేణి అశోక్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు నారపంగు ఏసు, జిల్లా కమిటీ సభ్యులు కవితకు మహేష్, పట్టణ ఏఐవైఎఫ్ నాయకులు పందు సాయి రవి కుమార్ తదితరులు పాల్గొంన్నారు

# పుట్టినరోజును హరితోత్సవంగా మార్చిన ఎమ్మెల్యే జారె

**కొత్తగూడెం జులై 8 నవభూమి ప్రతినిధి:** ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పుట్టినరోజు స్వగ్రామం గండుగులపల్లి మంగళవారంఆయన క్యాంపు కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో నిర్వహించారు. ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలను హంగు ఆర్భాటాలతో జరుపుకోకుండా పర్యావరణ పరిరక్షణ పట్ల తన నిబద్ధతను తెలియజేస్తూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా మొదటిగ తన స్వ హస్తాలతో గండుగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో వివిధ రకాల పండ్ల మొక్కలు నాటారు.









# పటాన్‌చెరులో ఘనంగా వైయస్ఆర్ జయంతి వేడుకలు

**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ రాష్ట్ర నాయకులు డప్పు రాజు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా పటాన్ చెరు నియోజకవర్గంలోని బీరంగూడ కమాన్ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి వైఎస్ఆర్ అభిమానులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ అభిమానులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైల్వే లైన్ రైతులతో రెవెన్యూ అధికారుల సమావేశం

**ఎర్రుపాలెం, నవభూమి, జులై 8-** ఇటీవల కేంద్ర ప్రభుత్వం మంజూరుచేసిన ఎర్రు పాలెం నుండి అమరావతి నూతన రైల్వే లైన్ ఏర్పాట్లలో భూములు కోల్పోనున్న రైతులతో తాసిల్దార్ మన్నే ఉషాశారద ఆధ్వర్యంలో ఎర్రుపాలెం రైతు వేదికలో మంగళవారంసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు భూములు కోల్పోతున్న రైతులకు ప్రాథ మిక నివేదికను చదివి వినిపించారు.ఏ రైతు ఎంత భూమి కోల్పోతున్నారో అధి కారులు వివరించారు.దీనిపై అభ్యంత రాలుఉంటే వెంటనే తాసిల్దార్ కార్యాల యంలో తెలియజేయాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఐపిటీ రైల్వే డిటి వీరభద్ర నాయక్,ఆర్ఐ ఎస్ రవికుమార్,రైతులు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణానికి భూములు కోల్పోయిన రైతులతో గ్రామసభ...మధిర నుండి రాజుల దేవరపాడు మీదుగా మైలవరం వెళ్లేందుకు నిర్మించనున్న ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులతో మంగళవారం తాసిల్దార్ రెవెన్యూ అధికారులు మలుగు మాడు,రాజుల దేవరపాడు గ్రామాల్లో గ్రామసభలునిర్వహించారు.ఈ సందర్భం గా రాజులదేవరపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధా కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో భూములు కోల్పోయిన రైతులతో అధికారులు



మాట్లాడారు.భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం అందించే నష్టపరిహారం గురించి వివరించారు.రైతు లు తమ భూములు ఎంతో సారవంత మైనవని రెండు పంటలు పండుతాయని తమకు మార్కెట్ విలువలతో ఉన్న రేటును నష్టపరిహారం క్రింద ప్రభుత్వం అందించి తమకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలోమధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, తల్లపరెడ్డి నాగిరెడ్డి,రైతులు పాల్గొన్నారు.

# భద్రాచలం రామాలయం ఈఓ రమాదేవిపై దాడి

## ■ దేవాలయ భూముల పరిరక్షణపై తీవ్ర చర్చ



**భద్రాచలం జులై 8 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈఓ) రమాదేవిపై దాడి ఘటన తీవ్ర కలకలం రేపింది. ఆంధ్రప్రదేశ్ సరిహద్దులోని యాటపాక మండలం పురుషోత్తపట్నం దేవాలయ భూముల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను అడ్డుకునేందుకు వెళ్లిన ఆమెపై గ్రామస్థులు దాడికి కారణంగా ఆమె స్పృహతప్పి పడిపోయింది. ఆమెను వెంటనే భద్రాచలం ఆసుపత్రికి. తరలించారు. దాడికి దారితీసిన ఘటనలు పురుషోత్తపట్నం గ్రామంలోని దేవాలయానికి చెందిన భూమిలో అక్రమంగా ఇళ్లు నిర్మాణం పేరుతో సమాచారం అందుకున్న ఈఓ రమాదేవి, ఆలయ సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లారు. అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని, భూమి దేవాలయానికి చెందినదని ఆమె వారికి వివరించింది. అయితే, గ్రామస్థులు ఆమె మాటలను వినకుండా, ఆలయ సిబ్బందిపై దాడికి దిగారు. ఈ కారణంగా ఈఓ రమాదేవి తీవ్ర అస్వస్థతకు గురై స్పృహతప్పి పడిపోయారు. భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయ భూముల అన్యాక్రాంతం. రెండు రాష్ట్ర ప్రభుత్వాలపై భక్తుల ఆగ్రహం, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి సంబంధించిన వందలాది ఎకరాల భూములు అన్యాక్రాంతం అవుతుండటం తీవ్ర కలకలం రేపుతోంది. ముఖ్యంగా పురుషోత్తపట్నం గ్రామంలో ఉన్న దాదాపు 880 ఎకరాలకు పైగా ఆలయ భూములు అక్రమార్కుల చెరలో చిక్కుకున్నాయి. ఈ భూములను కాపాడటంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని భక్తులు, ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అసలు సమస్య ఎక్కడ?**

భద్రాచలం ఆలయానికి 1878లో సోమరాజు పురుషోత్తమదాసు అనే భక్తుడు పురుషోత్తపట్నం గ్రామంలో 917 ఎకరాల భూమిని వీలునామా ద్వారా రాసి ఇచ్చారు. ప్రస్తుతం ఈ భూమిలో 889.5 ఎకరాలు స్వామివారి పేరు మీద ఉంది. గత 70 ఏళ్లుగా ఈ భూములను ఆక్రమించుకోవడానికి అనేక ప్రయత్నాలు జరిగాయి. సుమారు 250 కేసుల్లో దేవస్థానానికే అనుకూలంగా కోర్టులు తీర్పులు ఇచ్చాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అన్ని ప్రభుత్వాలు ఆక్రమణలను నిలువరించాయి.

అయితే, రాష్ట్ర విభజన తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది. భద్రాచలం ఆలయం తెలంగాణలో ఉండగా, పురుషోత్తపట్నంలోని భూములు ఆంధ్రప్రదేశ్ పరిధిలోకి వెళ్లాయి. దీంతో రెండు రాష్ట్రాల ప్రభుత్వాల మధ్య సమన్వయం లోపించి, ఆలయ భూములపై పట్టు సడలింది. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని అక్రమార్కులు, స్థానిక నాయకుల అండదండలతో దేవాలయ భూములను కబ్జా చేస్తున్నారు. కొన్ని చోట్ల ఆక్రమణదారులు శాశ్వత నిర్మాణాలు కూడా చేపడుతున్నారు.

**ఈవో రమాదేవిపై దాడి**

ఆలయ భూములను రక్షించే ప్రయత్నంలో భాగంగా గతంలో భద్రాచలం ఆలయ ఈవో రమాదేవి పురుషోత్తపట్నం లోని భూములను సందర్శించినప్పుడు , అక్కడి గ్రామస్తులు ఆమెపై దాడికి దిగారు అక్రమంగా భూములను ఆక్రమించుకున్న వారు, ఆలయ అధికారులను అడ్డుకుని, విధులు నిర్వహించకుండా అడ్డుకున్నారని తెలుస్తోంది. ఈ ఘటన ఆలయ భూముల పరిరక్షణ ఎంత కష్టంగా మారిందో స్పష్టం చేస్తుంది.



**ప్రభుత్వాల నిస్సహాయతపై ఆగ్రహం**

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సైతం 2022లో భద్రాచలం ఆలయ భూములను రక్షించాలని, ఆక్రమణలను తొలగించాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం ఈ ఆదేశాలను పట్టించుకోలేదని,

తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ విషయంలో పెద్దగా చొరవ చూపలేదన్న విమర్శలు ఉన్నాయి. రెండు రాష్ట్రాల మధ్య సరిహద్దు సమస్యల కారణంగా, ఆలయ భూములు నిర్లక్ష్యానికి గురయ్యాయి. దీంతో విలువైన ఆస్తులు దేవుడి పేరిట ఉన్నా, అవి అన్యాక్రాంతం అవుతుండటం పట్ల భక్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**భక్తులు, ప్రజల ఆకాంక్ష**

భద్రాద్రి రామయ్య భూములు తరతరాలుగా స్వామివారి సేవకు, ఆలయ అభివృద్ధికి ఉపయోగపడతాయి. అలాంటి భూములు అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లడం దారుణం అని భక్తులు వాపోతున్నారు. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసి, ఈ విలువైన ఆస్తులను కాపాడాలని, అన్యాక్రాంతమైన భూములను తిరిగి ఆలయానికి అప్పగించాలని డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే భవిష్యత్తులో ఆలయ నిర్వహణకు, అభివృద్ధికి నిధుల కొరత ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. భద్రాచలం సీతారామచంద్రస్వామి భూముల పరిరక్షణ అనేది కేవలం ఆలయ సమస్య మాత్రమే కాదు, అది ధార్మిక ఆస్తుల రక్షణకు సంబంధించిన పెద్ద సవాలు. ఈ విషయంలో ప్రభుత్వాలు తక్షణమే స్పందించి, కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఘనంగా వైయస్సార్ 76వ జయంతి వేడుకలు

## మరుపురాని మహానేత వై.యస్.ఆర్

## మాజీ ఎంపిటిసి కమటం నరేష్





**అశ్వాపురం జులై 8 నవభూమి:** ప్రజల అభివృద్ధి, ప్రజా సంక్షేమరంగాలకు పెద్దపీటవేసిన మరుపురాని మహానేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి ని పురస్కరించుకొని మొండికుంట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ యువనేత మాజీ ఎంపిటిసి కమటం నరేష్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వై.యస్.ఆర్ అభిమానుల సమన్వయంతో కేక్ కట్ చేస్తూ మిఠాయిలు పంచుతూ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమట%శీ% నరేష్ మాట్లాడుతూ దివంగత నేత కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించి ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారని అని ఆయన సేవలను ఈ నేపధ్యంలో గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండబత్తుల ఉపేందర్, కందిమల్ల రామిరెడ్డి, తోట నాగయ్య, తుక్కని రామిరెడ్డి, మల్లారెడ్డి, కొప్పుల శ్రీనివాసరెడ్డి, పర్వత నరేష్, కొల్లు నర్సిరెడ్డి, మూసుకు వీరారెడ్డి, కృష్ణమాచారి, పాధురీ నర్సింహారెడ్డి, చెన్నూరీ అంతయ్య, పొడకంటి సురేష్, కోట బిక్షం రెడ్డి, సామ సంజీవరెడ్డి, పిణికేశి శ్రీనివాసరెడ్డి, సురకంటి గంగారెడ్డి, గొడుగు వెంకన్న, కొంపల్లి భార్గవ్ రెడ్డి మరియు యువజన కాంగ్రెసు నాయకులు

# నానో ఏరియాపై క్షేత్ర ప్రదర్శన



**తల్లాడ, నవభూమి, జూలై 8:** తల్లాడ మండల పరిధిలోని అన్నారడం గ్రామంలో సహాయక వ్యవసాయ సంచాలకులు, సత్తుపల్లి బి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నానో యూరియా పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. దీనిలో భాగంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ. నానో యూరియా వాడకం వలన మొక్కకు పోషకాలు ఎక్కువ మోతాదులో అందుతాయని మరియు నానో యూరియా వాడకం వల్ల ఖర్చు తక్కువగాను మరియు పర్యావరణ కాలుష్యం తక్కువగానే ఉంటుందని రైతులకు వివరించడం జరిగింది. యూరియాతో పోల్చుకుంటే నానో యూరియా పోషక వినియోగ సామర్థ్యం ఎక్కువగా ఉంటుందని అలాగే అన్ని రకాల సూక్ష్మ పోషకాలు మొక్కకి అందుబాటులోకి వస్తాయని ఆయన వివరించారు అన్ని రకాల పంటలను నానో ఏరియా స్ప్రే చేసుకోవచ్చు అని తెలియజేశారు. పంట విత్తిన నెలరోజుల తర్వాత నుండి పంట కాలంలో 20,40 రోజుల తర్వాత నానో యూరియా స్ప్రే చేసుకోవాల్సిందిగా రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎండి తాజుద్దీన్ ఏ ఈ ఓ హసీనా ఇఫ్కో డీలర్ గ్రామ రైతులు పాల్గొన్నారు

# మతోన్మాద శక్తుల పట్ల అప్రమత్త అవసరం

## ■ సీపీఐ మండల కార్యదర్శిగా పాపినేని సత్యనారాయణ



**కారేపల్లి, నవభూమి , జూలై8:** ప్రజల హక్కుల రక్షణకే కమ్యూనిస్టులు పోరాటాలు నెరుపుతారని, మతోన్మాద శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు సింగరేణి మండలం మాదారం గ్రామంలో సిపిఐ పార్టీ మండల 17వ మహాసభ బట్టు సంగయ్య అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎంపీల లాంటి పదవులు లేకపోయినా పేదవాడి తరపున పోరాడేది కమ్యూనిస్టులే అని భావన ప్రతి ఒక్కరిలో ఉందన్నారు. చట్టసభలలో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం ఉంటే ప్రజల సమస్యల పరిష్కారం, పేదల గొంతుక వినిపించటం సాధ్యమవుతుందన్నారు. సీపీఐ నాల్గవ తెలంగాణ మహాసభ ఆగస్టు 19న మేడ్చెర్లలో నాలుగు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆల్ ఇండియా మహాసభ చండీగర్లో జరుగుతుందన్నారు.హిందూ మతాన్ని అడ్డం పెట్టుకొని బిజెపి మతతత్వాన్ని పోషిస్తూ అరాచక పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. పార్టీలో ఉంటూ పార్టీని బెదిరించే వారికి సముచిత స్థానం లేదని గుర్తుంచుకోవాలని సూచించారు. పదవులు వస్తుంటాయి పోతుంటాయి కానీ మనం చేసిన పనులే జనం గుర్తుపెట్టుకుంటారన్నారు. సిపిఐ జిల్లా పార్టీ కార్యదర్శి భాగం హేమంతరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సిపిఐ పార్టీకి బలమైన కేడర్ ఉందని స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తా చూపాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. ఎన్నికల సమయంలో పొత్తుల కనుగుణంగా వైరా నియోజకవర్గంలో 25 వేలకు పైగా ఓట్లు మిత్రపక్షమైన కాంగ్రెస్ పార్టీకి వెళ్లాయని గుర్తుంచుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో సిపిఐ పార్టీ పార్టీకి చెందిన వారికి కూడా ఇళ్ల కేటాయింపులు జరగాలని అన్నారు. పార్టీలో అహర్నిశలు కష్టపడిన ప్రతి వ్యక్తికి సముచిత స్థానం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు సీతామహాలక్ష్మి, రావి రామకఅష్ణ, ఉంగరాల సుధాకర్, బట్టు సంగయ్య, చెన్నంశెట్టి భూషయ్య, బానోత్ దళ్ సింగ్, ఏఐటియుసి నాయకులు బి.వీరునాయక్, కొల్లి వీరయ్య, పాపినేని సత్యనారాయణ, రాయల రామారావు, పోతనబోయిన సహదేవ్, పి.రవి తదితరులు పాల్గొన్నారు.

**సీపీఐ మండల కార్యదర్శిగా పాపినేని**

మాదారంలో జరిగిన సిపిఐ మహాసభలో మండల సిపిఐ కార్యదర్శిగా మాధారం గ్రామానికి చెందిన పాపినేని సత్యనారాయణ ను ఎన్నుకున్నారు. సహాయ కార్యదర్శులుగా సూర్యతండాకు చెందిన బానోత్ దళ్ సింగ్, సీతారాంపురంకు చెందిన చెన్నంశెట్టి భూషయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఘనంగా కాకతీయ యూనివర్సిటీ స్నాతకోత్సవం

## ■ పాల్గొన్న పాలక మండలి సభ్యులు, త్రివేణి - కృష్ణవేణి విద్యా సంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీశ్







**కొత్తగూడెం జులై 8 నవభూమి జిల్లా బ్యూరో:** కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవం సోమవారం ఉదయం యూనివర్సిటీ లో ఘనంగా జరిగింది. ఈ స్నాతకోత్సవానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ హాజరయ్యారు. పి హెచ్ డి అవార్డులు పొందిన అభ్యర్థులకు డాక్టరేట్ పట్టాలు, వివిధ కోర్సుల్లో గోల్డ్ మెడల్స్ సాధించిన వారికి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ పాలక మండలి సభ్యులతో సమావేశం అయ్యారు. పాలక మండలి సభ్యులతో గవర్నర్ గ్రూప్ ఫోటో దిగారు. కాకతీయ యూనివర్సిటీ పాలక మండలి సభ్యులుగా ఉన్న కొత్తగూడెం లోని త్రివేణి - కృష్ణవేణి విద్యా సంస్థల డైరెక్టర్, కృష్ణవేణి డిగ్రీ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గొల్లపూడి జగదీశ్ కూడా గవర్నర్ తో పాటు పాల్గొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విద్యా రంగంలో సుధీర్ఘ అనుభవం ఉన్న జగదీశ్ కాకతీయ యూనివర్సిటీ పాలక మండలి సభ్యులుగా ఉంటూ యూనివర్సిటీ కి అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వడంలో పాలక మండలి సభ్యులతో పాలు పంచుకుంటున్నారు. సోమవారం నాటి పాలక మండలి సమావేశంలో గవర్నర్ తో పాల్గొనే అవకాశం రావడం పట్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా కు చెందిన పలువురు విద్యాభిమానులు గొల్లపూడి జగదీశ్ కి అభినందనలు తెలియజేశారు. విద్యా రంగంలో తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉండాలనే ఉద్దేశ్యంతోనే తన సలహా సూచనలు ఉంటాయని ఈ సందర్భంగా జగదీశ్ అన్నారు. ఈ స్నాతకోత్సవంలో కాకతీయ యూనివర్సిటీ వీసీ ఆచార్య కె. ప్రతాపరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా త్రివేణి - కృష్ణవేణి విద్యా సంస్థల డైరెక్టర్లు మాచవరపు కోటేశ్వరరావు, గొల్లపూడి వీరేంద్ర చౌదరి, యార్లగడ్డ వెంకటేశ్వరరావు తదితరులు జగదీశ్ కి అభినందనలు తెలియజేశారు. మున్ముందు మరిన్నో ఉన్నత పదవులను అలంకరించి విద్యా రంగంలో తన సేవలను ఉపయోగించాలని ఆకాంక్షించారు

# మేడిపల్లిలో వైభవంగా సీత్లా భవాని ఉత్సవాలు

## ■ బంజార వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గిరిజన పండగ



**మేడిపల్లి, నవభూమి, జూలై 8–** మేడిపల్లి మండల పరిధిలోని పి ఎన్ టి కాలనీలో బంజార వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీత్లా భవాని పండగను ఘనంగా నిర్వహించారు. ప్రకృతిని ఆరాధిస్తూ సాగే ఈ పండుగను ఆషాఢ మాసం, పెద్ద పుషాల కార్తి మంగళవారం రోజున దేశంలోని అన్ని రాష్ట్రాల బంజారా ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. వర్షాకాలంలో పశు వులకు, మేకలకు వ్యాపించే జ్వరాలు, వ్యాధులు రాకుండా, పంటలు సమృద్ధిగా పండాలని వనదేవతలైన సీత్లా భవాని అమ్మవార్లకు మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా పలు కాలనీల బంజారా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# నేటి సమ్మెను జయప్రదం చేయండి

### వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు ప్రతాపనేని





ఖమ్మం రూరల్, నవభూమి, జూలై 8: కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ పది కార్మిక సంఘాలు చేస్తున్న నేటి సమ్మెను విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు ప్రతాపనేని వెంకటేశ్వర్లు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పి.మోహన్ రావు అన్నారు. బుధవారం నిర్వహిస్తున్న సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని కామంచికల్, ఎంవీ.పాలెం, ఆరెంపుల, గొల్లగూడెం, పొన్నెకల్లు, పెద్దతండా, గుర్రాలపాడు గ్రామాల్లో గల గోదాం, ఫ్యాక్టరీలల్లో పనిచేస్తున్న కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లు తీసుకురావడాన్ని విమర్శించారు. 8 గంటల పని దినాలను ఎత్తివేసి 12 గంటల పనిదినాలను తీసుకొచ్చేందుకు చేస్తున్న ప్రయత్నాలను కార్మికులు వివరించారు. బానిస రాజ్యం తీసుకువచ్చేందుకు బిజెపి విస్వప్రయత్నాలు చేస్తుందని దుయ్యబట్టారు. అనంతరం కామంచికల్ పంచాయతీ కార్యదర్శి ఉసికల వెంకట రమణి, ప్రధానోపాధ్యాయురాలు జ్యోతికి సమ్మె నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యకాస నాయకులు వడ్లమూడి నాగేశ్వరరావు, ఎల్. సైదులు, ఏపూరి వర కుమార్, రైతు సంఘం నాయకులు ఆనంతనేని వీరయ్య, చెరుకూరి రామకృష్ణ, నాగమణి, మేకల రామారావు, వెంకటలక్ష్మి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి గుండె చప్పుడు వైయస్సార్, మండల వ్యాప్తంగా వైయస్సార్ జయంతి

ఎర్రుపాలెం,నవభూమి,జూలై 8: పేద ప్రజ లకు పలుసంక్షేమ పథకాలను అందించి ప్రతి ఇంటి తలుపు తట్టిన నాయకుడు పేద వాడి గుండెలో చిరస్థాయిగా నిలిచిన మహానేత దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు.మండల కాంగ్రెస్ పార్టీ కార్యా లయం నందు స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్ర పటానికి సుధాకర్ రెడ్డి,మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు పూలమాలలువేసి నివాళులు అర్పించా రు.ఈ సందర్భంగా వారు రాజశేఖరరెడ్డి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్య క్రమంలో నాయకులు శీలం శ్రీనివాసరెడ్డి, అనుమోలు వెంకటకృష్ణారావు,బొగ్గుల గోవర్ధన రెడ్డి,తలపురెడ్డి నాగిరెడ్డి,కడియం శ్రీనివాసరావు,మల్లెల లక్ష్మణరావు,పూర్ణ చంద్రారెడ్డి,పంబి సాంబశివరావు,షేక్ ఇస్మాయిల్,యరమల శ్రీనివాసరెడ్డి, అంకిరెడ్డి,రాజీవ్ గాంధీ,వెంకట నరసయ్య, కొండ,ఆత్మ ప్రసాద్, శ్రీను,రామారావు, అప్పారావు,తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# నేటి నుండి మెగా ఆధార్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి

### ■ కలెక్టర్ జితేష్ వి పాటిల్




కొత్తగూడెం జూలై 8 నవభూమి ప్రతినిధి: ఆధార్ కార్డులో అవసరమైన వివరాల సవరణలు చేసుకునేందుకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న మేగా ఆధార్ క్యాంపును సద్వినియోగపరుచుకోవాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 9,10 తేదీల్లో కలెక్టర్ కార్యాలయంలో ఈ క్యాంపులు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఆధార్ క్యాంపులకు విచ్చేసే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల సందేహాలు,ఆధార్ కార్డుల సవరణకు తగిన సిబ్బందిని అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. కావున ప్రజలు ఆధార్ కార్డులో తప్పులున్న వారు, కొత్త సమాచారం జత చేయాలనుకునే వారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ ఆధార్ క్యాంపులో పలు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. వాటిలో పేరు మార్పు లేదా సవరణ,పుట్టిన తేది సవరణ, లింగం మార్పు, చిరునామా సవరణ, మొబైల్ నంబర్ అప్డేట్, ఫోటో అప్డేట్, బయోమెట్రిక్ అప్డేట్,తల్లిదండ్రుల పేర్లను జోడించడం వంటి సేవలు ఉన్నాయి అని తెలిపారు. ప్రత్యేకంగా 5,15 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు బయోమెట్రిక్ వివరాలు తప్పనిసరిగా నవీకరించాల్సి ఉంటుందన్నారు. అలాగే 0–5 ఏళ్ల పిల్లల ఆధార్‌లో తల్లిదండ్రుల పేర్లను జతచేసే అవకాశం కూడా ఈ క్యాంపులో కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కొన్ని వివరాలు ఆన్‌లైన్ ద్వారా అప్డేట్ చేయవచ్చు, మరికొన్ని మాత్రం ఆధార్ సేవా కేంద్రం నుంచే చేయాల్సి ఉంటుందని, ఉదాహరణకు, చిరునామా మార్పు ఆన్‌లైన్‌లో సాధ్యపడుతుంది కానీ మొబైల్ నంబర్ లేదా పుట్టిన తేదీ సవరణ వంటి సేవలు కేవలం ఆధార్ సేవా కేంద్రాల్లోనే చేయాలి. కొన్ని సవరణలకు జీవితంలో ఒక్కసారే అవకాశం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రస్థాయి బృందం ఈ కేంద్రంలో అందుబాటులో ఉన్నందున దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఆధార్ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని కలెక్టర్ తెలిపారు. కావున ఆధార్ డేటాలో ఏవైనా సవరణలు, చేయించుకోవాలను కుంటున్న జిల్లావాసులు తప్పక ఈ మేగా ఆధార్ క్యాంపులను సందర్శించాలని, నవీకరణకు లేదా సవరణకు అవసరమైన పత్రాలను తీసుకువచ్చి తమ వివరాలను నవీకరణ చేసుకోవాలని కలెక్టర్ కోరారు

# భద్రత లేని భరోసా

- ■ నీట మునిగాక పరామర్శలు వద్దు.. ముందే రక్షణ చర్యలు చేపట్టాలి
- ■ సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు
- ■ కూలిన రక్షణ గోడను పరిశీలించిన సిపిఎం బృందం





భద్రాచలం జూలై 8 నవభూమి ప్రతినిధి: ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ భద్రాద్రి భద్రతకు భరోసా లేకుండా పోతుందని, మునిగాక రాజకీయాల కోసం పరామర్శలు చేయటం మాని ముందే రక్షణ చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం కరకట్ట రక్షణ గోడ కూలిన ప్రదేశాన్ని సిపిఎం ఆధ్వర్యంలో మచ్చ వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మచ్చ మాట్లాడుతూ కరకట్ట పైన 50 మీటర్ల మేర రక్షణ గోడ కూలిపోయినప్పటికీ జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భద్రాచలం పర్యటించి కూడా ఆ ప్రదేశాన్ని పరిశీలించకపోవడం లోతట్టు ప్రాంత ప్రజల పట్ల కాంగ్రెస్ నిర్లక్ష్య వైఖరి స్పష్టం చేస్తుందని అన్నారు. గతంలో రక్షణ గోడ ఉన్నప్పటికీ కొత్త కాలనీ ఏఎంసి కాలనీ అయ్యప్ప కాలనీ తదితర ప్రాంతాలు ముంపుకు గురవుతున్నాయని ఇప్పుడు ఆ గోడ సైతం పడిపోవడంతో ఆ ప్రాంత ప్రజల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం ప్రారంభం కాకముందే కరకట్ట స్లూయీసులు కరకట్ట భద్రతపై అధ్యయనం చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర చేసి అధికారుల దృష్టికి మంత్రుల దృష్టికి తీసుకువెళ్లిన ఇటు ప్రజాప్రతినిధులు గాని అధికారులు గానీ నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరించిన ఫలితంగానే ఈరోజు పెను ప్రమాదం ముంచుకొస్తుందని మచ్చ స్పష్టం చేశారు. గోడ కూలిన అంశాన్ని ఇరిగేషన్ అధికారుల వద్ద ప్రస్తావిస్తే ఆంధ్ర భూభాగంలో పడిపోయిన గోడకి తెలంగాణ నిధులతో మరమ్మతులు చేయడం సాధ్యపడదని తెల్పి చెప్తున్నారని, గోడ ఆంధ్ర ప్రాంతాల్లో ఉన్న ముప్పు తెలంగాణకే వస్తుందన్న విషయం అధికారులు గుర్తించాలని ఆయన హితవు పలికారు. వెంటనే జిల్లా మంత్రులు ఉన్నత అధికారులు కరకట్టను పరిశీలించి రక్షణ గోడ నిర్మించడంతోపాటు కట్టపై వచ్చిన పగుళ్ల వద్ద మరమ్మతులు చేపట్టాలని అదేవిధంగా కొత్త కాలనీ అయ్యప్ప కాలనీ స్లూ ఈజ్ లను మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. గతం కంటే ఈ సంవత్సరం అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ అధికారులు హెచ్చరిస్తున్న నేపథ్యంలో ముంపు కూడా అదే స్థాయిలో ఉంటుందని ఈ నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలను చేపట్టి లోతట్టు ప్రాంత ప్రజలను రక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, కొలగాని బ్రహ్మచారి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు, పారెల్లి సంతోష్ కుమార్, పట్టణ కమిటీ సభ్యులు కుంజా శ్రీనివాస్, అజయ్ కుమార్, డివైఎఫ్ఐ నాయకులు సతీష్ బాబు, శాఖ కార్యదర్శి గోవర్ధన్, ఝాన్సీ, ఎర్రంశెట్టి పూర్ణిమ, స్థానికులు లంబ రమణ, సాయి దేవి, ఉమారెడ్డి, కళావతి తదితరులు పాల్గొన్నారు.

# దేవేందర్‌నగర్‌కు ప్రైమరీ స్కూల్ మంజూరు

- ■ సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి కాలనీవాసుల పాలాభిషేకం
- ■ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన కాలనీవాసులు

ఉప్పల్ -నవభూమి: ఉప్పల్ డివిజన్ లోని దేవేందర్ నగర్ నగర్ కాలనీకి ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ మంజూరు అయింది. దీంతో కాలనీవాసులు మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఉప్పల్ డివిజన్ దేవేందర్ నగర్ కాలనీకి అందుబాటులో ప్రభుత్వ స్కూల్లు లేవు.ఇదే విషయాన్ని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రైమరీ స్కూల్ ను మంజూరు చేయించారు.దీంతో కాంగ్రెస్ నాయకులు,దేవేందర్ నగర్ కాలనీ వాసులు మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి గారి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రఫీక్,లూకాస్, ఉపేందర్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, అలీం, వెంకట్ రెడ్డి, గరిక సుధాకర్, ఎం.జంగయ్య, సందీప్, భాస్కర్, శగా శ్రీధర్, జంగయ్య, సతీష్ గౌడ్, జి. స్వామి, కి. స్వామి, నాగమల్లయ్య, శంకర్ గౌడ్, రాములు, గణేష్, అశోక్, సుధాకర్, మధు, ప్రశాంత్,,తదితరులు పాల్గొన్నారు

# నేటి దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## సింగు నర్సింహారావు ఏఐటీయుసి రాష్ట్ర కార్యదర్శి



**ఖమ్మం రూరల్, నవభూమి, జూలై 8:** కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను హమాలీ, కార్మికులు జయప్రదం చేయాలని ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సింగు నర్సింహారావు అన్నారు. మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దతండాలో గల ఎస్ డబ్ల్యూ సి గోదాంలో కార్మికులతో సమ్మె జయప్రదంపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, వివిధ గోదాంలలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పి.ఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, హమాలీ కార్మికులను నాల్గో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జరుగుతున్న నేపథ్యంలో బి.ఎమ్.ఎస్ మినహా ఐ.ఎన్.టి.యు.సి సహా కార్మిక సంఘాలన్నీ పాల్గొంటున్నాయని తెలిపారు. దేశంలో కమ్యూనిస్టు వామపక్ష పార్టీలు, ఇండియా కూటమి పార్టీలు ఈ సమ్మెను బలపరుస్తున్నాయని, జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో హమాలీ కార్మికులు విధిగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మినారాయణ, ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు, నాయకులు వై.ఉపేందర్, సి.హెచ్.కుమార్, కె.రవి, కె.నరేష్, యం.లింగయ్య, బి.రాజయ్య, వి.వెంకటేశ్వర్లు, యన్.వెంకటేశ్వర్లు, ఇ.శ్రీను, మాధవరావు పాల్గొన్నారు

# భద్రాచల ఆలయ ఈవో రమాదేవిపై దాడి హేయం

## రాముని భూములకు రక్షణగా నిలిచిన ఆలయ ఈ.ఓ రమాదేవిపై భూ ఆక్రమణ దారుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జులై 8:** భద్రాచలం ఆలయ ఈ. ఓ రమాదేవి పై పురుషోత్తపట్నంకు చెందిన వారు చేసిన దాడిలో ఆమె స్పృహ తప్పి ఐసీయూలో చికిత్స పొందుతున్న వివరాలు తెలిసి తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ ఎగ్జిక్యూటివ్ బ్రాంచి డిప్యూటీ కలెక్టర్ల సంఘం అవేదన వ్యక్తం చేసింది. ప్రభుత్వ,ఆలయ భూములకు రక్షణగా విధులు నిర్వహించే అధికారులకు ప్రభుత్వం భద్రత కల్పించాలి దాడికి పాల్పడిన వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకునేలా ప్రభుత్వ పెద్దలు ఒత్తిడి తేవాలి తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ ఎగ్జిక్యూటివ్ బ్రాంచి డిప్యూటీ కలెక్టర్ల సంఘం డిమాండ్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.చంద్రమోహన్,ప్రధాన కార్యదర్శి భాస్కర్ రావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో ఫోన్లో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకొని ఆందోళన వ్యక్తం చేశారు. తదుపరి ఈ.ఓ వ్యక్తిగత సిబ్బంది తో ఫోన్ ద్వారా యోగక్షేమాలు వాకబు చేశారు.

ఐసీయూలో ఉన్న ఈ.ఓ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కోర్టు తీర్పు మేరకు భద్రాచలం రాముని భూములకు ఆలయ ఈవో రక్షణగా ఉన్నారని,చట్టాన్ని ఉల్లంఘించి ఆక్రమణలు చేస్తున్న వారిని అడ్డుకున్న రమాదేవి పై దాడి చేసిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పురుషోత్తమ పట్నం భౌగోళికంగా ఆంధ్రప్రదేశ్ లో ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు రాష్ట్ర ప్రభుత్వం పై దాడికి పాల్పడ్డ వారిపైన కఠిన చర్యలు తీసుకొనేలా ఒత్తిడి తీసుకొని వచ్చి అధికారులకు మనో ధైర్యం కల్పించే చర్యలు చేపట్టాలని కోరారు. క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ భూములకు,దేవాలయ భూములకు రక్షణగా ఉంటున్న అధికారులకు ప్రభుత్వ పరంగా రక్షణ కల్పించాలని వారు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసారు.

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని వర్గాల ప్రజల ఆరాధ్యుడు వైఎస్





**పాల్వంచ టౌన్ జూలై 8 నవభూమి ప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గా అన్ని వర్గాల ప్రజల ఆరాధ్యుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. దివంగత ముఖ్యమంత్రి పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా పాల్వంచలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. పాల్వంచ భద్రాచలం రోడ్డు లోని బస్టాండుకు ఎదురున గల వైయస్ విగ్రహానికి కొత్వాలతో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. వైయస్ జన్మదిన కేకును నాయకులు కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ వైయస్ ముఖ్యమంత్రిగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. రైతులకు ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీ, పేద ప్రజల వైద్యానికి రెండు లక్షల ఆరోగ్యశ్రీ పథకం, 104,108 సేవలు పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఫీజు రియంబర్స్మెంట్, వంటి పథకాలు చేపట్టి పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని కొత్వాల అన్నారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా వైయస్ అడుగుజాడల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రజాసేవ చేయాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బరిపటి వాసుదేవరావు, మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ఆర్టిఐ మెంబర్ బాదర్ల జోషి కుమార్, ఎల్ డి ఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్, లేబర్ సెల్ చైర్మన్ సాధం రామకృష్ణ రావు, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్ఏ జలీల్, మహిపతి రామలింగం, కాల్వ భాస్కరరావు, కందుకూరి రాము, కాపర్తి వెంకటాచారి, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, బాబు నాయక్, అడ్వకేట్ తుమ్మల శివారెడ్డి, చింతా నాగరాజు, మస్నా శ్రీనివాస్, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, షేక్ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, వాసు మల్ల సుందర్రావు, దారా చిరంజీవి, మాలోత్ కోటి నాయక్, ధర్మసోత్ ఉపేందర్, ఓలపల్లి రాంబాబు, నరేందర్ రెడ్డి, గంధం నరసింహారావు, ఎస్ కే భాష, కటుకూరి శేఖర్, కొత్తపల్లి రవి, వాసు మల్ల సోమయ్య, వాసుమల్ల రవి, చెరుకుమిల్లి సూర్య కిరణ్, ఘుడదేశి ప్రభాకర్, బండి నాగరాజు, బానోతు బాలాజీ, సమ్మిడి జనార్దన్ రెడ్డి, సదాశివ, భోగిని సందీప్, పాల్గొన్నారు

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**అశ్వాపురం జూలై 8 నవభూమి:** అశ్వాపురం మండలం అమెర్ద గ్రామపంచాయతీ తెల్లవారి గూడెం గ్రామం తమతో చదివిన చిన్ననాటి మిత్రుడు తెల్లం సందీప్ బూర్గంపాడు మండలం భద్రాచలం క్రాస్ రోడ్ దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడన్న విషయం తెలిసి చలించిపోయారు. ఎలాగైనా స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకుని బృందంగా ఏర్పడి చేయి చేయి కలిపి చేతనైనంత సాయాన్ని చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు నగదును సేకరించిన మొత్తాన్ని మిత్రుడి చెల్లెలకు అందజేశారు. వివరాల్లోకి వెళ్తే మండలంలోని ఆమెర్ధ గ్రామపంచాయతీ తెల్లవారి గూడెం గ్రామానికి చెందిన తెల్లం సందీప్ ఇటీవల బూర్గంపాడు మండలం భద్రాచలం క్రాస్ రోడ్ వద్ద జరిగిన లారీ యాక్సిడెంట్ లో మృతి చెందాడు. అశ్వాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి 2016 -17 సం కు చెందిన బాల్యమిత్రులంతా కలిసి మృతుడు తెల్లం సందీప్ కుటుంబానికి సాయం చేయాలనే సంకల్పంతో రూ.20 వేల 500



రూపాయలను సేకరించారు. ఆ నగదును స్నేహితుని చెల్లెలకు అందజేశారు. ఇందులో బాల్య మిత్రుల బృందం సభ్యులు తదితరులు ఉన్నారు

# కెపిహెచ్బి కాలనీలో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

- ముఖ్య అతిథులుగా సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, బండి రమేష్, సత్యం శ్రీరంగంలు హాజరు
- రక్తదానం, అన్నదానం నిర్వహించిన వైయస్సార్ అభిమానుల సంఘం
- రేవంత్ రెడ్డి కూడా వైఎస్సార్ కలలుగన్న ప్రజాపాలనను కొనసాగించే ప్రయత్నం చేస్తున్నారు

**కూకట్‌పల్లి, జూలై 8 (నవభూమి ప్రతినిధి):** దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి 76వ జయంతి వేడుకలు కూకట్‌పల్లిలోని కే.పి.హెచ్.బి. కాలనీ టెంపుల్ బస్టాప్ నందు మంగళవారం ఘనంగా జరిగాయి. కూకట్ పల్లి వై.ఎస్.ఆర్ అభిమాన సంఘం సభ్యులు శేరి సతీష్ రెడ్డి, బండి మధుసూదన్ రెడ్డి, శివారెడ్డి, ఉపేందర్ రెడ్డి, జి.ఎల్.రెడ్డి, అరవింద్ రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలకు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించి, అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకునేందుకు పాదయాత్ర చేసి, ప్రజల మనిషిగా ఎదిగిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని గుర్తు చేశారు. హామీలను నెరవేర్చడంలో, సంక్షేమాన్ని ప్రజలకు చేరవేయడంలో ఆయన చూపిన కృషి ఆదర్శప్రాయమన్నారు. వైఎస్సార్ ప్రవేశపెట్టిన పథకాలు నేటికీ తెలుగు రాష్ట్రాల్లో అమలవుతూనే ఉన్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా వైఎస్సార్ కలలుగన్న రైతు పాలన, ప్రజాపాలనను కొనసాగించే దిశగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడంలో కీలకపాత్ర పోషించిన సతీష్ రెడ్డిని పలువురు నేతలు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు పుష్ప రెడ్డి, ప్రతాప్ రెడ్డి, నాగిరెడ్డి, గొట్టిముక్కల దేశాల్, సంజీవరావు, యాదగిరి, మేకల మైకేల్, కొండల్ రెడ్డి, అశోక్ ముదిరాజ్, సునీల్ యాదవ్, అస్మత్ బై, పులి శివ గౌడ్, బచ్చు రాజేశ్వరరావు, గంధం రాజు, బచ్చు మల్లి, గోవింద్ గౌడ్, అలీ, శంకర్, రేష్మ, సంధ్య, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్‌పుత్, సతీష్ గౌడ్, జెర్రిపాటి రాజు, చిటకూరు కృష్ణ, మహమ్మద్, మస్తాన్ రెడ్డి, ఎక్స్ కౌన్సిలర్ చంద్రశేఖర్, మల్లికార్జున్ యాదవ్, మధు గౌడ్, మేకల రమేష్, బాలరాజు, ప్రసన్నకుమార్, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్, ఫణింద్ర కుమార్, అరుణ్ గౌడ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు పొన్నం రజిత, మారుతి, లక్ష్మి, కూకట్‌పల్లి వై.ఎస్.ఆర్ అభిమాన సంఘం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మార్కెట్ కమిటీ మెంబెర్స్, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, టెంపుల్ కమిటీ మెంబెర్స్, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పెట్టుబడిదారి చేతుల్లో కీలుబొమ్మగా మహిళలు

- బిజెపి కుల, మతాల మధ్య చిచ్చు రాజేస్తూ అంట కాగుతుంది
- తెలంగాణ రాష్ట్ర మహిళా సమైక్య అధ్యక్షురాలు ఉస్తేల సృజన
- ఏదులాపురంలో అట్టహాసంగా మహిళా సమాక్య 5వ మండల మహాసభ










**ఖమ్మం రూరల్, నవభూమి, జూలై 8:** మహిళల శక్తి...సామర్థ్యాలను పెట్టుబడిదారీ వ్యవస్థ తన చేతుల్లో కీలుబొమ్మగా మార్చుకుందని తెలంగాణ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఏదులాపురంలో గల సిపిఐ పార్టీ కార్యాలయంలో 5వ ఖమ్మం రూరల్ మండలం మహిళా సమాక్య మహాసభను నిర్వహించారు. తొలుత ఊరు ముందు నుంచి మహిళలు, డీజే, కోలాటాలు, నృత్యాలతో ఉత్సాహభరితంగా పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. అలాగే ప్రాంగణం వద్ద ఏర్పాటుచేసిన జెండాను సిపిఐ సీనియర్ నాయకురాలు దండి నారాయణమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఓరుగంటి ప్రమీల, కొమరబత్తిని వెంకటరత్నమ్మ, మారుతి రుక్మిణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో సృజన మాట్లాడారు...బిజెపి పార్టీ కుల, మతాల మధ్య చిచ్చు రాజేస్తూ అంట కాగుతూ ప్రజల మధ్య వైశ్యామ్యాలు రెచ్చగొడుతుందని ధ్వజమెత్తారు. మహిళలను వంటగదికే పరిమితం చేసేలా తమ పెట్టుబడి దారి వ్యవస్థ ద్వారా టీవీ సీరియల్స్, ఫోన్లు వంటి వాటిని ఆయుధాలుగా ఉపయోగిస్తున్నారన్నారు. దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్న ఇటువంటి శక్తులపై మహిళలు గల మెత్తలన్నారు. మహిళలు ప్రపంచంలోని పలు దేశాల్లో సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో అందిస్తున్న సేవలను గుర్తు చేశారు. మహిళలు అన్ని రంగాల్లో రెట్టించిన ఉత్సాహంతో ముందుకు సాగాలని సూచించారు. ఇంటిని చక్కదిద్దడమే కాకుండా... సమ సమాజ స్థాపన లోను భాగస్వామ్యులు కావాలన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో మహిళల కోసం అనేక హక్కులను కల్పించారన్నారు. దానికి అనుగుణంగానే ఈరోజు రాజకీయాల్లో 50 శాతం రిజర్వేషన్ దక్కిందన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకునేందుకు మహిళలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మహిళలకు ఓటు హక్కుతోపాటు పలు హక్కుల రావడంలో మహిళా సమైక్య పోరాటం ఎనలేనిది కొనియాడారు. అనంతరం 61 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా పోటు శ్రావణి, కార్యదర్శిగా మేళ్లచెరువు లలితతో పాటు 21 మంది ఆఫీస్ బ్యారర్స్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు పోటు కళావతి, జిల్లా కార్యదర్శి ఏపూరి లతా దేవి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి నిర్మల, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ మహిళా సంఘం జిల్లా ఇన్చార్జ్ జమ్ముల జితేందర్ రెడ్డి ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు సింగు నరసింహారావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిద్ధినేని కర్ణ కుమార్, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మిడ కంటి చిన్న వెంకటరెడ్డి, జిల్లా సమితి సభ్యులు ఎడ్లపల్లి శంకరయ్య, వున్నం రంగారావు, చెరుకుపల్లి భాస్కర్, పగిళ్ల వీరభద్రం, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లా కేసముద్రం సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 8:** నిన్న రైతు భరోసా, 12 నుంచి మహిళలకు వడ్డీ లేని రుణాలు ఆ తర్వాత రాజీవ్ వికాసం తెలంగాణ రైజింగ్, దేశంలోని అన్ని రాష్ట్రాలు వచ్చి చూసేలా సంతోషంగా ఉండేలా లక్ష కోట్లకు పైగా పెట్టుబడితో సంక్షేమ పథకాలు దేశంలో ప్రజల గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ నిన్న రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశాం, ఈనెల 12 నుంచి డ్వాక్రా మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా వడ్డీ లేని రుణాల పంపిణీ ఒక ఉత్సవంలా నిర్వహిస్తాం, ఆ తర్వాత నిరుద్యోగ యువత కోసం 8 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం ఉత్సవంలా చేపడుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఆయన మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో ఏర్పాటు చేసిన భారీ సభలో ప్రసంగించారు. ఈ దేశంలో అందరి గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని, చేయి గుర్తును, ప్రజా ప్రభుత్వాన్ని గుండెల్లో పెట్టుకుని కాపాడాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం క్షేమంగా సంతోషంగా ఉండాలన్న ఆకాంక్షతో లక్ష కోట్లకు పైగా పెట్టుబడితో లెక్క లేనన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యావత్ క్యాబినెట్ 18 గంటల పాటు రాష్ట్ర సంక్షేమం కోసం విరామం లేకుండా పనిచేస్తున్నారని వివరించారు. రూపాయి రూపాయి పోగుచేసి ప్రజల సంక్షేమం కోసం ఖర్చు పెడుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో 1.12 కోట్ల కుటుంబాలు ఉండగా 90 లక్షల పైగా కుటుంబాలకు ఏదో ఒక సంక్షేమ కార్యక్రమం అందుతుందని తెలిపారు. తెలంగాణ రైజింగ్ దేశంలోనే తెలంగాణ మోడల్ గా ఉండాలని, దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు చూసి వెళ్లేలా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని వివరించారు. పంటలు పండించే రైతులకు రైతు భరోసా, బ్యాంకుల్లో రుణాలు తెచ్చుకుని సాగు చేస్తున్న రైతులకు రైతు రుణమాఫీ, పిల్లలు చదువుకునేందుకు రెసిడెన్షియల్ పాఠశాలలు ఇంకా బాగా చదువుకుంటాం అనుకునే వారి కోసం ఫీజు రియంబర్స్మెంట్ పథకం, ఇంట్లో పెద్దలు ఉంటే చేయూత పథకం కింద పెన్షన్, ఇంటిల్లిపాది తినేందుకు సన్న బియ్యం, వంట చేసుకోవడానికి 500 రూపాయలకే గ్యాస్, ఆరోగ్యం బాగా లేకపోతే 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్యం, పనిచేసే శక్తి ఉంటే ఉపాధి హామీ పథకం కింద పని, చదువుకొని ప్రతిభ ఉంటే పబ్లిక్ సర్వీస్ కమిషన్ను ప్రక్షాళన చేసి 56వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసాం

## సెయింట్ విన్సెంట్ స్కూల్ గోడౌన్ సీజ్ చేసిన ఎంఈఓ

- ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి
- ఫీజులు నియంత్రణపై విద్యాశాఖ నిఘ ఏది?
- ఏఐఎస్ఎఫ్ ఆందోళన



**ఎర్రుపాలెం,నవభూమి,జూలై 8 :** మండల కేంద్రంలోని సెయింట్ విన్సెంట్ విద్యా సంస్థల బుక్స్, యూనిఫామ్ గౌడౌన్స్ ఏఎస్ఎఫ్ఐ ఆందోళనతో మంగళవారం విద్యాశాఖ అధికారులు సీజ్ చేశారు. రాష్ట్రంలో విద్యా సంవత్సరం ప్రారంభ మైన నేపథ్యంలో ప్రైవేట్ విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా ఫీజులదోపిడీకి పాల్పడు తున్న జిల్లా,మండలవిద్యాశాఖ అధికారు లు తనిఖీలు శూన్యమని విద్యాహక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను బురిడీ కొట్టిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు.ఏఐఎస్ఎఫ్ మండల సమితి ఆధ్వర్యంలో సెయింట్ విన్సెంట్ విద్యాసంస్థలు వసూలు చేస్తున్న అధిక ఫీజులు తగ్గించాలని ఆందోళన నిర్వహించారు.ఎంఈఓ మురళీ మోహన రావు వచ్చి సెయింట్ విన్సెంట్ విద్యాసంస్థల గోడౌన్స్ ను పరిశీలించి సీజ్ చేశారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడు తూ ప్రైవేట్ పాఠశాలలలో ఫీజుల పేరుతో వసూళ్ల దందా కొనసాగిస్తున్నారన్నారని అన్నారు.విద్యను అంగడిసరుకుగామార్చి అడ్మిషన్ తీసుకోవాలంటే డొనేషన్లు, బుక్స్ కు సపరేటు,యూనిఫామ్ కు సపరేట్, ఐఐటి ఫౌండేషన్ కు వేరే ఫీజు అని ఇలా రకరకాల అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం చోద్యంచూస్తు ఫీజులు నియంత్రించడం లో వైఫల్యం చెందిందన్నారు. పేద విద్యార్థి తల్లిదండ్రులను ప్రైవేట్ విద్యా సంస్థలు ఆసరాగా చేసుకొని అక్రమావస్తుల కు పాల్పడుతున్నారని లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న ఫీజులు వివరాలను నోటీసు బోర్డులో ఉంచాలని,విద్య హక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రైవేట్ విద్యాసంస్థ ల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ,వికలాంగులు పేదల వర్గాల విద్యార్థులకు ఫీజు రాయితీ ఇవ్వాలన్నారు.జీవో నెంబర్ 42, 2010 ప్రకారం డొనేషన్లు క్యాప్టేషన్ ఫీజులు వసూలు చేయరాదని ఆట స్థలం తప్పని సరిగా ఉండాలని నిబంధనలు ఉన్నా తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న జిల్లా,మండల విద్యాశాఖలు తమకు పట్టనట్లు వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు.సెయింట్ విన్సెంట్ స్కూల్ లో అనుమతులు లేకుండా బుక్స్,యూనిఫామ్,స్పోర్ట్స్ డ్రెస్సులు,షూస్ తదితర వస్తువులను పెట్టి లక్షల రూపాయల దందానునడుపుతున్న రని అన్నారు.మండల,జిల్లా విద్యాశాఖ అధికారులు తమకు ఏమి పట్టనట్లు వ్యవహరించడం బాధాకరం అన్నారు.తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై దాడు లు నిర్వహించి పర్మిషన్ లేనటువంటి విద్యాసంస్థలను తక్షణమే సీజ్ చేయాలని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఖమ్మం జిల్లా సమితి డిమాండ్ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఉగ్గం సురేష్,మండల నాయకులు సాయి మణికంత, ఏఎస్ఎఫ్ఐ నాయకులు,విద్యార్థులు పాల్గొన్నారు

